


# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

మంగళవారం,
ఫిబ్రవరి 11, 2025

సంపుటి : 10 సంచిక :14 రంగారెడ్డి ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ పేజీలు 8 వెల 4/-




## కొడంగల్‌లో సీఎం రేవంత్‌రెడ్డి రాజీనామా చేయాలి : కేటీఆర్

కొడంగల్ ఎమ్మెల్యే పదవికి సీఎం రేవంత్‌రెడ్డి రాజీనామా చేయాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ల కల్వకుంట్ల తారక రామారావు డిమాండ్ చేశారు. నారాయణపేట జిల్లా కోస్గిలో నిర్వహించిన బీఆర్ఎస్ రైతు నిరసన దీక్షలో కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా లగచర్ల, రోటిబండతండా, హకీమ్‌పేట్, పోలేపల్లి, పులిచెర్లకుంటతండా రైతులను కేటీఆర్ కలిశారు. అంతకు ముందు కొడంగల్ నియోజకవర్గం బొంరాస్‌పేట మండలం తున్కిమెట్ల వద్ద బీఆర్ఎస్ శ్రేణులు కేటీఆర్‌కు ఘన స్వాగతం పలికాయి. రైతు దీక్షలో కేటీఆర్ మాట్లాడుతూ.. రేవంత్‌రెడ్డి సర్కారు తెలంగాణలోని 25శాతం రైతులకు రుణమాఫీ

(మిగతా 2వ పేజీలో)

# చూస్తూ ఊరుకోం!

## సుప్రీంకోర్టు ఘాటు వ్యాఖ్యలు

మనం ప్రజాస్వామ్యంలో ఉన్నాం.. రాజకీయ పార్టీల హక్కులకు ఇబ్బంది కలుగుతుంటే ఒప్పుకోం

నిర్ణయం తీసుకోవడానికి ఏదైనా గడువు ఉండాలి కదా!

బీఆర్ఎస్ నుంచి ఎమ్మెల్యేల ఫిరాయింపు కేసులో సుప్రీంకోర్టు ఘాటు వ్యాఖ్యలు

రీజనబుల్ టైం అంటే ఏమిటి?.. మీరు అడిగే సమయానికి గడువు అనేది ఎంత?

మీరు చెప్పకపోతే మీ సమయానికి గడువు మేమే పెడతాం.. స్పష్టం చేసిన జస్టిస్ బీఆర్ గవాయి, జస్టిస్ వినోద్‌చంద్రన్‌ల ధర్మాసనం

స్పందించేందుకు కొంత సమయం కావాలన్న స్పీకర్ కార్యదర్శి తరపు న్యాయవాది రోహత్గీ

విచారణ ఈనెల 18కి వాయిదా



న్యూఢిల్లీ: "ఎమ్మెల్యేల ఫిరాయింపుల వ్యవహారంలో చర్యలు తీసుకోవడానికి మీకెంత సమయం కావాలో చెప్పండి. ఇంకా తగినంత సమయం కావాలని అడుగుతున్నారు. తగినంత సమయం అంటే ఎంత? ఆ సమయానికి ఏదైనా గడువు అనేది ఉండాలి కదా? ఇలా సమయాన్ని పెంచుకుంటూ వెళితే ఎలా? రాజకీయ పార్టీల హక్కులకు ఇబ్బంది కలుగుతుంటే.. మేం చూస్తూ ఊరుకోబోం" అని సుప్రీంకోర్టు పేర్కొంది. కావాల్సిన సమయం ఎంత అనేది చెప్పకపోతే.. తామే గడువు పెడతామని రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ తరపు న్యాయవాదికి స్పష్టం చేసింది.

**రెండు పిటిషన్లపై విచారణ..**

బీఆర్ఎస్ కారు గుర్తుపై గెలిచి కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, తెల్లం వెంకట్రావ్, దానం నాగేందర్‌లపై ఎమ్మెల్యేలు పాడి కౌశిక్‌రెడ్డి, కేపీ వివేకానంద స్పెషల్ లీవ్ పిటిషన్ (ఎస్ఎల్పీ), మరో ఏడుగురు ఎమ్మెల్యేలు పోచారం శ్రీని వాస్‌రెడ్డి, ఎం.సంజయ్‌కుమార్, కాలె యాదయ్య,

(మిగతా 2వ పేజీలో)



## చిలుకూరు ఆలయ అర్చకుడు రంగరాజన్‌పై దాడి దురదృష్టకరం

### ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

రంగరాజన్‌కు అండగా ఉండాలని జనసేన శ్రేణకుల నిర్దేశం

చిలుకూరు బాలాజీ ఆలయ ప్రధాన అర్చకుడు సీఎస్ రంగరాజన్ పై కొందరు వ్యక్తులు దాడి చేసిన ఘటనపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తీవ్రస్థాయిలో స్పందించారు. రంగరాజన్ పై ఒక మూక దాడి చేసిందనితెలిసితీవ్ర ఆవేదనకు గురయ్యానని వెల్లడించారు. రంగరాజన్ పై దాడి దురదృష్టకరమని అభిప్రాయపడ్డారు. ఇది ఒక

(మిగతా 2వ పేజీలో)



# ఇందిరమ్మ ఇళ్లకు ఇసుక

## రేవంత్ రెడ్డి ప్రభుత్వం కీలక నిర్ణయం


గనులు, ఖనిజాభివృద్ధిపై ముఖ్యమంత్రి సమీక్ష

వినియోగదారులకు తక్కువ ధరకే ఇసుక లభించేలా చర్యలు తీసుకోవాలని సూచన

ఇసుకను అక్రమంగా తరలిస్తే ఉపేక్షించవద్దన్న ముఖ్యమంత్రి

రాష్ట్రంలో నిర్మించనున్న ఇందిరమ్మ ఇళ్లకు ఉచితంగా ఇసుకను సరఫరా చేయాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయించారు. ఈ మేరకు ఆయన అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అదే సమయంలో వినియోగదారులకు తక్కువ ధరకే ఇసుక లభించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈరోజు ఆయన గనులు ఖనిజాభివృద్ధిపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఇసుక రవాణా, తవ్వకాలపై కీలక నిర్ణయాలు తీసుకున్నారు. అధికారులకు పలు అంశాలపై దిశానిర్దేశం చేశారు. బ్లాక్ మార్కెట్‌ను అరికట్టి పేదలకు ఇసుకను అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు. ఇసుక మాఫియాపై ఉక్కుపాదం మోపాలన్నారు. ఇసుక రీచ్‌ల వద్ద తనిఖీలు చేపట్టాలని, అక్రమ రవాణా చేస్తే

(మిగతా 2వ పేజీలో)



# బ్యాంకర్లతో ఏపీ సీఎం చంద్రబాబు సమావేశం... కీలక అంశాలపై చర్చ

అమరావతిలో ఎస్ఎల్బీసీ సమావేశం

హాజరైన బ్యాంకర్లు, పలువురు మంత్రులు, ఉన్నతాధికారులు

బ్యాంకులు విజన్-2047కి అండగా నిలవాలన్న చంద్రబాబు

ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నేడు ఎస్ఎల్బీసీ సమావేశం నిర్వహించారు. బ్యాంకర్లతో జరిగిన ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. వికసిత్ ఆంధ్రప్రదేశ్, స్వర్ణాంధ్ర విజన్ డాక్యుమెంట్-2047, పీ4 పాలసీ, ఎంఎస్ఎంఈలకు ఆర్థిక భరోసా, ప్రాథమిక రంగానికి రుణాలు, డ్వాక్రా రుణాలు, ముద్ర రుణాలు, పీఎం స్వనిధి, స్టాండప్ ఇండియా, టిడ్కో ఇళ్లు, రూరల్ ప్రాంతాల్లోబ్యాంకింగ్ నెట్ వర్క్ విస్తరణ తదితర అంశాలపై బ్యాంకర్లతో చర్చించారు. ఈ సమావేశంలో పలువురు రాష్ట్ర మంత్రులు, ఉన్నతాధికారులు కూడా పాల్గొన్నారు. ఈ సమావేశంలో చంద్రబాబు మాట్లాడుతూ... గత ప్రభుత్వ హయాంలో జరిగిన అక్రమాలపై దర్యాప్తు సంస్థలకు సహకరించాలని బ్యాంకర్లను కోరారు. రాష్ట్రంలో రైతుల సంక్షేమం కోసం పనిచేసేందుకు ప్రభుత్వంతో బ్యాంకులు చేయి కలపాలని సూచించారు. అగ్రికల్చర్ స్థానంలో హార్టికల్చర్ ప్రముఖ పాత్ర పోషించనుందని... హార్టీకల్చర్, ప్రకృతి వ్యవసాయ రంగాలకు బ్యాంకులు చేయూతనివ్వాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా, బ్యాంకులు విజన్-2047కి అండగా నిలవాలని కోరారు.



## ఫ్రాన్స్ చేరుకున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ

12వ తేదీ వరకు ఫ్రాన్స్‌లో మోదీ పర్యటన

14వ తేదీ వరకు అమెరికాలో మోదీ పర్యటన

# పోటెత్తిన భక్తులు

ప్రయాగ్‌రాజ్ సంగమం స్టేషన్ మూసివేత



# ఏపీ కులం సర్టిఫికెట్ తెలంగాణలో చెల్లదు

పీజీ మెడికల్ అడ్మిషన్లలో హైకోర్టు తీర్పు

ఏపీ సర్టిఫికెట్‌ను పరిగణనలోకి తీసుకుంటే.. తెలంగాణ ఏర్పాటు లక్ష్యం నీరుగారుతుంది

అడ్వకేట్ జనరల్ సుదర్శన్‌రెడ్డి వాదన



# మృతుల కుటుంబాలకు రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 10000 రూ ఆర్థిక సాయం



ఆమనగల్ ప్రతినిధి శివ వార్త మిర్రర్ : కడ్తాల్ మండల కేంద్రానికి చెందిన మూడ నరసమ్మ ఆదివారం సాయంత్రం మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, కడ్తాల్ మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ వెంటనే నరసమ్మ ఇంటికి చేరుకొని కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం నరసమ్మ మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 5000 వేల రూపాయల ఆర్థిక సాయం అందించగా మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్ 5000, కడ్తాల్ మాజీ సర్పంచ్ లక్ష్మీ నరసింహ రెడ్డి 5000 రూపాయల ఆర్థిక సాయం అందించారు. అనంతరం ఇటీవల గడ్డమీది తండా గ్రామపంచాయతీలో అనారోగ్యంతో మరణించిన చినావత్ అఖిల కుటుంబ సభ్యులను పరామర్శించి అఖిల కుటుంబ సభ్యులకు రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 5000 రూపాయల ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు రామకృష్ణ నాయకులు నరసింహ అశోక్ రామచంద్రయ్య రాజు రమేష్ బన్సీ శ్రీను సోమ్లా శంకర్ రవి కృష్ణ గిరి నాయకులు తదితరులు పాల్గొన్నారు

# చూస్తూ ఊరుకోం!



బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, ప్రకాశ్‌గౌడ్, గూడెం మహిపాల్‌రెడ్డి, అరెకపూడి గాంధీలపై బీఆర్ఎస్ పార్టీ, ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎమ్మెల్యే హరీశ్‌రావు తదితరులు రిట్ పిటిషన్ దాఖలు చేసిన విష యం తెలిసిందే. ఈ రెండు పిటిషన్లపై సోమవారం సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ బీఆర్ గవాయి, జస్టిస్ వినోద్ చంద్రన్‌ల ధర్మాసనం విచా రణ చేపట్టింది. స్పీకర్ తరపున సీనియర్ న్యాయ వాది ముకుల్ రోహత్గీ వాదనలు విని పించగా.. పిటిషనర్ల తరపున సీనియర్ న్యాయవాదులు ఆర్యామ సుందరం, దామ శేషాద్రినాయుడు, పి.మోహిత్‌రావు వాదనలు వినిపించారు.

**ఇంకా ఎంత సమయం కావాలి?**

తొలుత పిటిషనర్ల తరపు న్యాయవాది శేషాద్రినాయుడు వాదనలు వినిపిస్తూ.. "బీఆర్ఎస్ పార్టీ నుంచి ఫిరాయించిన ఓ ఎమ్మెల్యే ఏకంగా కాంగ్రెస్ తరఫున ఎన్నికల్లో పోటీ చేశారు. మరో ఎమ్మెల్యే ఆయన కుమార్తె కోసం ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ కండువా కప్పుకుని ప్రచారం చేశారు" అని పేర్కొన్నారు. దీనిపై ధర్మాసనం స్పందిస్తూ.. తాము విచారణ జరుపుతున్నది ఎన్నికల ప్రచారంపై కాదని, అనర్హత పిటిషన్‌పై మాత్రమేనని, అందువల్ల పిటిషన్‌లో ఉన్న అంశాలను ప్రస్తావించాలని సూచించింది. పిటిషన్‌పై స్పందించేందుకు మీకెంత సమయం కావాలని స్పీకర్ కార్యదర్శి తరపు సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గీని జస్టిస్ బీఆర్ గవాయి ప్రశ్నించారు. తమకు ఇంకా తగినంత సమయం కావాలని రోహత్గీ బదులిచ్చారు. ఈ సమయంలో పిటిషనర్ల తరపు మరో న్యాయవాది ఆర్యామ సుందరం జోక్యం చేసుకుంటూ.. "ఇప్పటికే పది నెలలు గడిచింది, మొదట్లోనే దీనిపై స్పీకర్ స్పందించి ఉంటే.. మిగతా ఏడుగురు ఎమ్మెల్యేలు పార్టీ ఫిరాయించేవారు కాదు" అని ధర్మాసనం దృష్టికి తెచ్చారు.

**హక్కులకు సంబంధించిన అంశం ఇది**

అయితే తమకు ఇంకా సమయం కావాలని రోహత్గీ ఈ సందర్భంగా అభ్యర్థించారు. దీనిపై ధర్మాసనం స్పందిస్తూ.. "తగినంత టైం అంటే ఎంత? అసెంబ్లీ గడువు ముగిసేంత సమయం కావాలా? మనం ప్రజాస్వామ్యంలో ఉన్నాం. ప్రజాస్వామ్యంలో రాజకీయ పార్టీల హక్కులకు సంబంధించిన అంశం ఇది. రాజకీయ పార్టీల హక్కులకు ఇబ్బంది కలుగుతుంటే మేం చూస్తూ ఊరుకోం" అని స్పష్టం చేసింది. సంపత్‌కుమార్, సుభాష్ దేశాయ్ కేసులో స్పీకర్ కోరిన 'తగినంత సమయం' అంశంలో సుప్రీంకోర్టు గతంలో ఇచ్చిన తీర్పును రోహత్గీ ప్రస్తావించారు. దీనితో 'తగినంత సమయం' అంటే ఎంత అని రోహత్గీని జస్టిస్ బీఆర్ గవాయి ప్రశ్నించారు. "తగినంత సమయం అంటే రెండు నెలలు, మూడు నెలలు అని ఏదీ కూడా ఆ తీర్పులో ధర్మాసనం చెప్పలేదని రోహత్గీ బదులిచ్చారు.

**డిక్షనరీ ప్రకారం 'తగినంత సమయం' అంటే ఎంత?**

రోహత్గీ సమాధానంపై ధర్మాసనం అసహనం వ్యక్తం చేసింది. "డిక్షనరీ ప్రకారం 'తగినంత సమయం (రీజనబుల్ టైం) అంటే ఎంత? పది నెలలు రీజనబుల్ టైం కాదా? అయితే మీ దృష్టిలో రీజనబుల్ టైం అంటే ఎంతో చెప్పండి? మీరు చెప్పే రీజనబుల్ టైమ్‌కు గడువు అనేది ఉందా, లేదా? పోనీ మీరు రీజనబుల్ టైం చెప్పకపోతే.. మేమే ఓ గడువు విధిస్తాం. ఆ గడువులోపు దానిని పూర్తి చేయండి" అని జస్టిస్ బీఆర్ గవాయి, జస్టిస్ వినోద్‌చంద్రన్‌ల ధర్మాసనం పేర్కొంది. అయితే 'రీజనబుల్ వ్యక్తికి రీజనబుల్ టైం ఇవ్వాల'ని రోహత్గీ తిరిగి అభ్యర్థించారు. "రీజనబుల్ వ్యక్తి దృష్టిలో రీజనబుల్ టైం అంటే ఏంటీ, అసలు ఎంత సమయం కావాలి?" అని ధర్మాసనం ఆగ్రహంగా స్పందించింది. దీనికి బదులు ఇచ్చేందుకు రెండు, మూడు రోజులు సమయం కావాలని రోహత్గీ విజ్ఞప్తి చేయగా.. ధర్మాసనం అంగీకరించి తదుపరి విచారణను ఈనెల 18కి వాయిదా వేసింది.

**ధర్మాసనానికి అన్ని ఆధారాలు సమర్పించాం: మోహిత్‌రావు**


తెలంగాణలో ఉప ఎన్నికలు రావడం ఖాయమని బీఆర్ఎస్ తరపు న్యాయవాది పి.మోహిత్‌రావు పేర్కొన్నారు. సుప్రీంకోర్టులో విచారణ అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలకు సంబంధించిన అన్ని ఆధారాలను ధర్మాసనానికి సమర్పించామని చెప్పారు. గతంలోని సుప్రీంకోర్టు తీర్పులు, హైకోర్టు సూచనలను స్పీకర్ పట్టించుకోకపోవడాన్ని వివరించామన్నారు.

# ఏపీ కులం సర్టిఫికెట్ తెలంగాణలో చెల్లదు

## పీజీ మెడికల్ అడ్మిషన్లలో హైకోర్టు తీర్పు

## ఏపీ సర్టిఫికెట్‌ను పరిగణనలోకి తీసుకుంటే.. తెలంగాణ ఏర్పాటు లక్ష్యం నీరుగారుతుంది

## అడ్వకేట్ జనరల్ సుదర్శన్‌రెడ్డి వాదన



హైదరాబాద్, ఫిబ్రవరి 10 : ఏపీ ప్రభుత్వం జారీచేసిన కుల ధ్రువీకరణ పత్రం తెలంగాణాలో పీజీ మెడికల్ అడ్మిషన్లకు చెల్లబాటు కాదని హై కోర్టు కీలక తీర్పు వెలువరించింది. తెలంగాణ కుల ధ్రువీకరణ పత్రాలు సమర్పించాల్సిందేనని, ఈ అభ్యర్థులకే రిజర్వేషన్లు వర్తిస్తాయని స్పష్టంచేసింది. ఏపీ ప్రభుత్వం జారీచేసిన ఎస్సీ కుల ధ్రువీకరణ పత్రాల ద్వారా రిజర్వేషన్ క్యాటగిరీ కింద తన దరఖాస్తును అనుమతించేలా ఉత్తర్వులు ఇవ్వాలంటూ దాఖలైన పిటిషన్‌ను డిస్మిస్ చేసిం ది. రాష్ట్రానికి చెందిన నిర్దేశిత అధికారి జారీ చేసే ఎస్సీ/ఎస్టీ/బీసీ కుల ధ్రువీకరణ పత్రాలను సమర్పించిన అభ్యర్థులకే పీజీ మెడికల్ అడ్మిషన్లలో రిజర్వేషన్లు కల్పిస్తామన్న కాళోజీ నారాయణరావు వైద్య విశ్వవిద్యాలయ చర్యను సమర్థించింది. ఆ నిబంధనను సవాలు చేస్తూ దాఖలైన పలు పిటిషన్లపై తాతాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుజయ్‌పాల్, జస్టిస్ రేణుక యారాతో కూడిన ధర్మాసనం సోమవారం సుదీర్ఘంగా విచారణ జరిపింది. ఈ సందర్భంగా కాలోజీ వర్సిటీ, ప్రభుత్వ అడ్వకేట్ జనరల్ ఏ సుదర్శన్‌రెడ్డి వాదనలు వినిపిస్తూ.. ఏపీకి చెందిన ఎస్సీ వర్గాలు తెలంగాణలో రిజర్వేషన్లు కోరడం సరికాదని అన్నారు. ఏపీ కుల ధ్రువీకరణ పత్రాన్ని తెలంగాణలో అమలు చేయాలని కోరడం చట్ట వ్యతిరేకమని తెలిపారు. రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ చట్టం షెడ్యూలు 5లో తెలంగాణలో ఏ కులాలు ఎస్సీలు, ఎస్టీ లు, బీసీలుగా ఉన్నాయో స్పష్టంగా ఉందని చెప్పారు. ఆ మేరకు రిజర్వేషన్ల అమలు ఉంటుందని అన్నారు. ఏపీ ఇచ్చిన ధ్రువీకరణ పత్రాన్ని అనుమతిస్తే తెలంగాణ ఏర్పాటు లక్ష్యం నీరుగారుతుందని చెప్పారు. ఒక రాష్ట్రంలోని ఎస్సీలను మరో రాష్ట్రంలో ఎస్సీలుగా పరిగణించాలని లేదని అ న్నారు. సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం ఇచ్చిన తీర్పు ప్రకారం రాష్ట్రంలో తీసుకున్న కులధ్రువీకరణ పత్రమే చెల్లుబాటు అవుతుందని చెప్పారు. ఇతర రాష్ట్రంలో ఎస్సీ/ ఎస్టీగా ఉన్నవారి పిల్లలు వలస రాష్ట్రంలో పుడితే వారి కులం అక్కడ షెడ్యూలులో లేకపోతే రిజర్వేషన్ క్లెయిం చేయడానికి వీల్లేదని, తెలంగాణలో కుల ధ్రువీకరణ పత్రాలు జారీచేసే అధికారాన్ని ప్రభుత్వం ఎమ్మార్వో, ఆర్డీవోలకు ఇచ్చిందని చెప్పారు. ఇరుపక్షాల వాదనల తర్వాత రాష్ట్ర ప్రభుత్వం/వర్సిటీల వాదనలను హైకోర్టు ఆమోదిస్తూ తీర్పు వెలువరించింది.

# కొడంగల్‌లో సీఎం రేవంత్‌రెడ్డి రాజీనామా చేయాలి : కేటీఆర్

ఇంకా జరుగలేదన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రూ.73వేల కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేశామన్నారు. రైతుల సంక్షేమానికి బీఆర్ఎస్ ప్రభుత్వం ఎంతో కృషి చేసిందన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్కొక్కరికి రూ.17,500 బాకీ ఉందన్నారు. ఈ మొత్తం త్వరలోనే చెల్లించేలా చూస్తామని కేటీఆర్ పేర్కొన్నారు. కొడంగల్‌లో ఉప ఎన్నిక వస్తే బీఆర్ఎస్ అభ్యర్థి నరేందర్‌రెడ్డి గెలుపు ఖాయమన్నారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా విజయం తథ్యమని దీమా వ్యక్తం చేశారు. కొడంగల్‌లో ఉప ఎన్నిక వస్తే రేవంత్‌ను ఓడిద్దామని ప్రజలు చూస్తున్నారన్నారు. రేవంత్‌రెడ్డి కొడంగల్ ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాల్సిందేనన్నారు. ఉప ఎన్నికలు వస్తే తాము ప్రచారం చేయబోమన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి పట్నం నరేందర్ రెడ్డికి 50వేల ఓట్ల మెజారిటీ తక్కువగా వచ్చినా, తాను రాజకీయ సన్యాసం చేసేందుకు సిద్ధంగా ఉన్నానన్నారు. తాను రైతు నిరసన దీక్షకు వస్తున్నట్లుగా లేదని.. కొడంగల్‌లో ఉప ఎన్నిక వచ్చి రేవంత్ రెడ్డి ఓడిపోయి పట్నం నరేందర్ రెడ్డి గెలిచాక చేసే విజయోత్సవ ర్యాలీకి వచ్చునా అన్నట్లుగా ఉందన్నారు. రేవంత్‌కు దమ్ముంటే రాజీనామా చేసి ఉప ఎన్నికకు రావాలని సవాల్ విసిరారు. రేవంత్‌రెడ్డి సర్కారు వందశాతం రుణమాఫీ ఏ గ్రామంలోనైనా జరిగిందని రుజువు చేస్తే తన పదవికి రాజీనామా చేస్తానన్నారు. అనుముల అన్నదమ్ముల కోసం, అదానీ కోసం, అల్లుడి కోసమే కొడంగల్ నియోజకవర్గంలో సంవత్సరం నుంచి కురుక్షేత్ర యుద్ధాన్ని తలపించేలా రేవంత్ అరాచకాలు చేస్తున్నాడని మండిపడ్డారు. తన మనుషుల కోసం కోట్ల విలువైన భూములను దోచిపెట్టేందుకే లగచర్ల రైతులపై అక్రమ కేసులు బనాయించారన్నారు. అలుల్లుడికి కట్నం కింద ఇవ్వడానికే లగచర్ల భూములకు రేవంత్ సూటి పెట్టిండడని విమర్శించారు. కౌరవరాజు దుర్యోధనుడిలా సంవత్సర కాలంగా అరాచకాలు చేస్తున్న రేవంత్ రెడ్డికి ఎదురొడ్డి కొడంగల్ ఆడబిడ్డలు అన్నదమ్ములు పోరాడుతున్నారన్నారు. సంవత్సర కాలంగా లగచర్ల, కొడంగల్‌లో కురుక్షేత్ర యుద్ధం నడుస్తుందని.. 14 నెలల పదవీకాలంలో రైతులు, మహిళలు, వృద్ధులు, యువత కోసం రేవంత్‌రెడ్డి ఏ ఒక్క పని కూడా చేయలేదని మండిపడ్డారు. లగచర్ల భూములు తొండలు గుడ్లు పెట్టనవి అని రేవంత్ అబద్ధాలు చెప్పిండని.. ఎక్కడ చూసిన పచ్చని పంటపొలాలు ఉన్నాయని తెలిపారు. లంబాడి ఆడబిడ్డలు గడప దాటి బయటకు రారని.. అలాంటి వాళ్లు ఢిల్లీకి వెళ్లి న్యాయం కోసం అడిగేంత దుర్మార్గంగా రేవంత్ వ్యవహరించాడని కేటీఆర్ ధ్వజమెత్తారు. ఎకరానికి రూ.70 లక్షలు విలువ చేసే భూములను రూ.10 లక్షలకే గుంజుకోవాలని చూశారని.. ఎదురు తిరిగిన రైతులపై అక్రమంగా కేసులు బనాయించారని మండిపడ్డారు. కొడంగల్ రైతుల కోసం పట్నం నరేందర్ రెడ్డి జైలుకు వెళ్లిండని.. అర్ధరాత్రి పోలీసులను ఊరు మీదికి పంపి లంబాడి ఆడబిడ్డలను రేవంత్ రెడ్డి అవమానించాడన్నారు. లగచర్ల జ్యోతి శివంగిలాగా ఢిల్లీలో లడాయి చేసిందని.. బంజారా ఆడబిడ్డల పోరాటంతోనే లగచర్ల రైతులకు న్యాయం జరిగిందన్నారు. ఎన్నికలు ఎప్పుడొచ్చినా కాంగ్రెస్ పార్టీని బొంద పెట్టాలని తెలంగాణ సమాజం ఎదురు చూస్తుందన్నారు. అడ్డి మారి గుడ్డి దెబ్బలాగా రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యిండని.. రేవంత్‌ది రేషం లేని బతుకని.. లంకెబిందెలు ఉన్నాయి అనుకొని అడ్డమైన హామీలు ఇచ్చానని చెప్పుకుంటున్నాడని విమర్శలు చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన ఏ హామీని అమలు చేయలేదని మండిపడ్డారు. ఎకరానికి రూ.15 వేల సాయం చేస్తామని హామీ ఇచ్చి రూ.12 వేలు ఇస్తామంటున్నందుకు రేవంత్‌రెడ్డిపై చీటింగ్ కేసు పెట్టాలన్నారు.



# సగర శంఖారావానికి జూపల్లికి ఆహ్వానం

నాగర్ కర్నూల్ జిల్లా లో సగరులు ఉనికిని చాటేందుకు భారీ శంఖారావాన్ని ఏర్పాటుకు సమాయత్తం అవుతున్నారు. ఏ నెల న జరిగే ఏ భారీ సభకు మంత్రి జూపల్లి కృష్ణారావు గారిని ఆహ్వానించడానికి రాష్ట్ర అధ్యక్షుడు శేఖర్ సగర, నాగర్ కర్నూల్ అధ్యక్షుడు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి సుధాకర్, యువజన అధ్యక్షుడు రాకేష్ సగర, గొబ్బూరి నరేష్ సగర ఆధ్వర్యం లో శంఖారావానికి ఆహ్వానించడం జరిగింది. అలాగే కల్వకుర్తి ఏమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి ని ఆహ్వానించడం జరిగింది. అనంతరం జిల్లా వ్యాప్తంగా కరపత్రాల పంపిణి మరియు జన సమీకరణ ఏర్పాట్లు చురుకుగా జరిగేందుకు అందరూ సహకరించాలని ఆయన పేర్కొన్నారు. ఈ సభ లో సగరులు ప్రభుత్వ పతకాలు, విద్య, సంక్షేమ, నిర్మాణ రంగం, ఇతర రంగాల్లో వారికి తగిన ప్రాధాన్యత కల్పించేలా కృషి చేయాలని దాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడమే సభ ముఖ్య ఉద్దేశ్యాము.

# చిలుకూరు ఆలయ అర్చకుడు రంగరాజన్‌పై దాడి దురదృష్టకరం

వ్యక్తిపై కాదు... ధర్మ పరిరక్షణపై జరిగిన దాడిగా భావించాలని స్పష్టం చేశారు. "కొన్ని దశాబ్దాలుగా రంగరాజన్ ధర్మపరిరక్షణకు, ఆలయాల వారసత్వ సంప్రదాయాలు, పవిత్రతను కాపాడేందుకు తపిస్తున్నారు... పోరాటం చేస్తున్నారు. రామరాజ్యం సభ్యులమని చెప్పి వెళ్లిన ఒక మూక రంగరాజన్ పై దాడి చేయడం వెనుక ఉన్న కారణాలు ఏమిటనేది పోలీసులు నిగ్గు తేల్చాలి. ఆ మూకను నడిపిస్తున్నది ఎవరో గుర్తించి కఠినంగా శిక్షించాలి. ఈ దాడిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీరియస్ గా తీసుకోవాలి. సనాతన ధర్మ పరిరక్షణ కోసం రంగరాజన్ నాకు పలు విలువైన సూచనలు అందజేశారు. టెంపుల్ మూమెంట్ అనే కార్యక్రమం ఏ దశలో ప్రారంభించాల్సి వచ్చిందో తెలియజేశారు. హిందూ ఆలయాల నిర్వహణ, ధర్మ పరిరక్షణపై ఆయన ఎంతో తపన పడుతున్నారు. రంగరాజన్ పై జరిగిన దాడిని ప్రతి ఒక్కరం ఖండించాలి. చిలుకూరు వెళ్లి రంగరాజన్ ను పరామర్శించి, అండగా ఉంటామని ఆయనకు భరోసా ఇవ్వాలని జనసేన తెలంగాణ విభాగానికి దిశానిర్దేశం చేశాను" అని పవన్ కల్యాణ్ వెల్లడించారు.

# ఇందిరమ్మ ఇళ్లకు ఇసుక

ఎంతటి వారినైనా ఉపేక్షించవద్దని ముఖ్యమంత్రి అన్నారు. ఇసుక రవాణా పర్యవేక్షణకు ప్రత్యేక అధికారులను నియమించాలని సూచించారు. ఇసుక అక్రమ రవాణా కట్టడి బాధ్యతలను కలెక్టర్లు, ఎస్పీలకు అప్పగించాలన్నారు.

**ఆ బాధ్యత హైడ్రాకు ఇవ్వాలి**

హైదరాబాద్‌లో ఇసుక అక్రమ రవాణా కట్టడి బాధ్యతను హైడ్రాకు అప్పగించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. అన్ని ఇసుక రీచ్‌ల వద్ద కెమెరాలు, సోలార్ లైట్లను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. ఇసుక కోసం బుక్ చేసిన 48 గంటల్లోపు వినియోగదారుడికి అందేలా చర్యలు తీసుకోవాలన్నారు.

# పోటెత్తిన భక్తులు..

## ప్రయాగ్‌రాజ్ సంగమం స్టేషన్ మూసివేత

ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న కుంభమేళాలో పవిత్రస్నానాలు ఆచరించేందుకు ఈరోజు(సోమవారం) భారీ సంఖ్యలో భక్తులు త్రివేణీ సంగమానికి తరలివస్తున్నారు. ఈ నేపథ్యంలో అప్రమత్తమైన అధికారులు ఎటువంటి ప్రమాదకర ఘటన జరగకుండా ఉండేందుకు ప్రయాగ్‌రాజ్ సంగమం రైల్వే స్టేషన్‌ను తాత్కాలికంగా మూసివేశారు. దీంతో రైలు ?ప్రయాణికులు ప్రయాగ్‌రాజ్ జంక్షన్‌ను ఆశ్రయించాల్సి వస్తోంది. ఇక్కడి పరిస్థితి సాధారణ స్థితికి చేరుకున్నాక, సంగమం స్టేషన్‌ను తిరిగి తెరుస్తామని అధికారులు చెబుతున్నారు. ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహా కుంభమేళాకు ప్రతిరోజూ భక్తులు లక్షలాదిగా తరలివస్తున్నారు. దీంతో ప్రయాగ్‌రాజ్‌లోని రోడ్లపై విపరీతమైన ట్రాఫిక్‌జామ్ ఏర్పడుతోంది. ఇదేతరహాలో సంగమం రైల్వే స్టేషన్ వద్ద ప్రయాణికుల భారీ రద్దీ ఏర్పడుతోంది. దీనిని నివారించేందుకు ఈస్టేషన్‌ను మూసివేయాలని అధికారులు నిర్ణయించారు. మరోవైపు భక్తులకు మెరుగైన సేవలు అందించేందుకు రైల్వేశాఖ అదనపు రైళ్లను నడుపుతోంది. అలాగే కుంభమేళాకు వచ్చే భక్తులకు రైల్వే స్టేషన్లలో ప్రత్యేక సదుపాయాలు కల్పించారు.

# ఫ్రాన్స్ చేరుకున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ



ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఫ్రాన్స్ చేరుకున్నారు. ఆయన నేటి నుండి 14వ తేదీ వరకు ఫ్రాన్స్, అమెరికాలో పర్యటించనున్నారు. ఫ్రాన్స్‌లో రెండు రోజుల పాటు ఆయన పర్యటన కొనసాగుతుంది. ఈ పర్యటన నిమిత్తం భారత్ నుండి బయలుదేరిన ప్రధాని ప్యారిస్‌లో దిగారు. ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మేక్రాన్‌తో కలిసి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ యాక్షన్ కమిటీ సమావేశానికి ఆయన అధ్యక్షత వహించనున్నారు. ప్రధాని నరేంద్ర మోదీ ఫ్రాన్స్‌లో పర్యటించడం ఇది ఆరోసారి. ఈరోజు ప్యారిస్‌లో అడుగుపెట్టిన ప్రధాని మోదీ 12వ తేదీ సాయంత్రానికి అమెరికాకు చేరుకోనున్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో ఆయన భేటీ కానున్నారు. పలు అంశాలపై వారి మధ్య ద్వైపాక్షిక చర్చలు జరగనున్నాయి.



## మున్సిపాలిటీలో వీధి కుక్కల స్టెరిలైజ్ కార్యక్రమం ప్రారంభం

మిర్యాలగూడ , ఫిబ్రవరి 10:-( వార్త మిర్రర్) మిర్యాలగూడ మునిసిపల్ పరిధిలోని వివిధ వార్డుల్లో కుక్కల బెడద తప్పించే చేస్తున్న ప్రయత్నంలో భాగంగా మున్సిపల్ అధికారులు స్టెరిలైజ్ కార్యక్రమం సోమవారం చేపట్టారు. గత కొన్ని సంవత్సరాలుగా కుక్కల కాటుకు పలువురు గురయి ఇబ్బందులు పడుతున్నారని అనేక సార్లు ఫిర్యాదులు చేశారు. ఎట్టకేలకు స్వతంత్ర అనే సంస్థ నిర్వాహకులు సోమవారం ఉదయం కుక్కలను వల వేసి పట్టుకునే కార్యక్రమం ప్రారంభించారు. పట్టుకున్నారు. పట్టుకున్న కుక్కలను వెంటనే నల్లగొండ జిల్లా కేంద్రంలోని స్టెరిలైజేషన్ కేంద్రానికి పంపి ఇంజెక్షన్లు ఇవ్వనున్నటు కమిషనర్ ఎండీ.యూసుఫ్, సానిటరీ ఇన్స్పెక్టర్ వెంకటరమణలు తెలిపారు. వీధి కుక్కలు, పెంపుడు కుక్కలను కూడ స్టెరిలైజ్ చేస్తామని, ఈ ప్రక్రియ కొనసాగుతుందన్నారు. స్టెరిలైజ్ వల్ల కుక్కలు కరిచే అవకాశాలు లేవని కరిచిన ఎలాంటి అనారోగ్యానికి గురి కారని పేర్కొన్నారు.



## దేవాలయాల అభివృద్ధి సహకారం అందిస్తా.

## - ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, సుంకిరెడ్డి

కల్వకుర్తి ఫిబ్రవరి వార్త మిర్రర్ ప్రతినిధి:- కల్వకుర్తి మండలం జంగారెడ్డిపల్లి గ్రామంలో పర్యటించిన టాస్క్ - సి.ఓ.ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డినిర్మాణంలో ఉన్న హనుమాన్ దేవాలయాన్ని సందర్శించడం జరిగింది.ఈ సంధర్భంగా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూగ్రామంలో పర్యటించడం సంతోషంగా ఉందని,నిర్మాణంలో ఉన్న హనుమాన్ దేవాలయ అభివృద్ధి కి తన వంతు సహకారం అందిస్తానని,నియోజకవర్గ వ్యాప్తంగా ఐక్యత ఫౌండేషన్ ద్వారా దేవాలయాల అభివృద్ధికి సహకారం అందించామని,అందిస్తున్నామని, ముందు ముందు కూడా కొనసాగిస్తామని తెలియజేశారు.ఈ సందర్భంగాదేవాలయ కమిటీ సభ్యులు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి గారిని ఘనంగా శాలువాతో సత్కరించి,ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలోదేవాలయ కమిటీ సభ్యులు పి.లింగారెడ్డి,అల్వాల్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, పరమేశ్వర్,బన్నె శ్రీను,బన్నె శ్రీధర్,ఎస్ రాములు, ఎల్. ఆంజనేయులు, రామకృష్ణ లతో పాటు గ్రామస్తులు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## అధైర్య పడొద్దు అండగా నేనుంటా.. రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్

## - మాజీ జెడ్పిటిసి..దశరద్ నాయక్

కల్వకుర్తి కడ్తాల్ ఫిబ్రవరి వార్త మిర్రర్ ప్రతినిధి:- కల్వకుర్తి నియోజకవర్గం కడ్తాల్ మండల కేంద్రానికి చెందిన మూడ నరసమ్మ ఆదివారం మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, కడ్తాల్ మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ వెంటనే నరసమ్మ ఇంటికి చేరుకొని కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం నరసమ్మ మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా రూ " 5000 వేల రూపాయల ఆర్థిక సాయం అందించగా మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్ రూ " 5000, కడ్తాల్ మాజీ సర్పంచ్ లక్ష్మీ నరసింహారెడ్డి రూ " 5000 రూపాయల ఆర్థిక సాయం అందించారు. ఇటీవల గడ్డమీది తండా గ్రామపంచాయతీలో అనారోగ్యంతో మరణించిన చినావత్ అఖిల కుటుంబ సభ్యులను పరామర్శించి కుటుంబ సభ్యులకు రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా రూ " 5000 రూపాయల ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు రామకృష్ణ నాయకులు నరసింహ అశోక్ రామచంద్రయ్య రాజు రమేష్ బన్సీ శ్రీను సోమ్లా శంకర్ రవి కృష్ణ గిరి నాయకులు తదితరులు పాల్గొన్నారు




## క్రైమ్ మిర్రర్ రిపోర్టర్ ఉప్పల వెంకటేష్ జన్మదిన వేడుకలు

## శుభాకాంక్షలు తెలిపిన ఓబీసీ జిల్లా కార్యదర్శి దంటిక అశోక్ యాదవ్

సంస్థాన్ నారాయణపుర్, ఫిబ్రవరి 10(వార్త మిర్రర్):యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపుర్ మండల క్రైమ్ మిర్రర్ రిపోర్టర్ ఉప్పల వెంకటేష్ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ జిల్లా ఓబీసీ సంయుక్త కార్యదర్శి దంటిక అశోక్ యాదవ్ విచ్చేసి కేక్ కట్ చేసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుట్టినరోజు వేడుకలను మరెన్నో జరుపుకోవాలన్నారు,పత్రికా రంగంలో ఎదగాలని సూచించారు మరిన్ని కథనాలు అందిస్తూ ప్రజల చెంతన ఉండాలని కోరారు, ఈ కార్యక్రమంలో సామ రాం రెడ్డి, ముత్యాల విజయ్ కుమార్, రిపోర్టర్లు గంగాపురం సాయి, శికిల మెట్ల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# కొండమడుగు చైర్మన్ గాండ్ల బాల్ రాజ్ ను సన్మానించిన గోపి రజక

### డైరెక్టర్ జి.నగేష్ , కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు జి. రమేష్ ను శాలువాతో సన్మానం

బీబీ నగర్, ఫిబ్రవరి 10(వార్త మిర్రర్):యాదాద్రి భువనగిరి జిల్లా బీబీ నగర్ మండలం మహదేవ్ పూర్ గ్రామంలో శ్రీ వేణుగోపాలస్వామి ఆలయ సన్నిధిలో తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి జిల్లా అధ్యక్షులు జూపల్లి నాగేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి గాండ్ల అశోక్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక ముఖ్యఅతిథిగా హాజరై కొండమడుగు టెంపుల్ చైర్మన్ గా జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఐనా గాండ్ల బాల్ రాజ్,మహాదేవ్ పూర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులుగా గాండ్ల రమేష్,శ్రీ వేణుగోపాలస్వామి దేవాలయం ఎండోమెంట్ డైరెక్టర్ గా గాండ్ల నాగేష్ లు నూతనంగా ఎన్నికైన సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక వారిని శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు .ఈసందర్భంగా మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన వారు అంచెలంచెలుగా ఎదిగి ఉన్నత స్థాయికి చేరుకునే విధంగా శ్రీ వేణుగోపాలస్వామి ఆశీస్సులు ఉండాలని అన్నారు.అదేవిధంగా రాష్ట్రంలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో రజకులు సర్పంచ్ లుగా, ఎంపిటిసిలుగా, జెడ్పీటీసీలుగా పోటీ చేయాలని అదేవిధంగా ఆలయ చైర్మన్ లుగా , డైరెక్టర్ లుగా పోటీలో ఉండాలని అందుకు తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర కమిటీ అండగా ఉంటుందని వారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మరిపల్లి



శ్రీనివాస్, జిల్లా కార్యవర్గ సభ్యులు అంబటి ఆంజనేయులు, జిల్లా సంయుక్త కార్యదర్శి జూపల్లి నర్సిములు, జిల్లా కార్యదర్శి బొల్లారం జహంగీర్, బీబీ నగర్ మండల అధ్యక్షులు గొలనుకొండ శేఖర్,నాయకులు గొలనుకొండ పాండు,గాండ్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మాంసం దుకాణాల్లో కరువైన పరిశుభ్రత.

**తనిఖీలు మరిచిన అధికారులు**

**- ఎక్కడ చూసినా మాంసపు వ్యర్థాలు**

**- ఫుట్ పాత్ లపై కూడా యదేచ్చగా మాంసం అమ్మకాలు**

**- వ్యాపారులు పాటించాల్సిన నిబంధనల పట్టికలు ఎక్కడ...?**







కల్వకుర్తి ఫిబ్రవరి 10 వార్త మిర్రర్ ప్రతినిధి:-మాంసం దుకాణాల వద్ద పరిశుభ్రత వాతావరణం ఏర్పరచడంలో జిహెచ్ఎంసి అధికారులు పూర్తిగా విఫలమైనారని ప్రజలు విమర్శిస్తున్నారు. కల్వకుర్తి నగరం లోని మటన్ మార్కెట్ దగ్గర ఉన్న మాంసం దుకాణాల్లో అపరిశుభ్రత కొట్టొచ్చినట్టు కనిపిస్తుంది. మాంసాన్ని శుభ్రం చేసే సమయంలో వ్యర్థ పదార్థాలను అక్కడే వదిలి వేయడం వల్ల కుళ్లిపోయి దుర్వాసన వస్తుందని స్థానికులు వాపోతున్నారు. మేకల,గొర్రెల చర్మాలు(తోలు), సీసాలు, ప్లాస్టిక్ గ్లాసులు కవర్లుతో కల్వకుర్తి మాంసం మార్కెట్ దుకాణం వెనుక ల అపరిశుభ్రతతో మురికి కాలువ ను తలపిస్తుంది. నిబంధనలను,నాణ్యత ప్రమాణాలను గాలికి వదిలి మాంసం ప్రియులని నిలువెత్తున మోసానికి గురి చేస్తున్నారు.పేరుకపోతున్న వ్యర్థాలుమాంస0 దుకాణాలలో వ్యర్థాల తరలింపు సక్రమంగా లేకపోవడం వల్ల పలు అనారోగ్య సమస్యలు ఉత్పన్నమవుచున్నాయి. వ్యర్థాలను నిల్వ చేయటం వల్ల దుకాణాల ఆవరణంలో తీవ్ర దుర్గంధంతో వాతావరణం కలుషితమై తీవ్ర అనారోగ్య సమస్యలు ప్రభలుచున్నాయని ప్రజలు తెలుపుతున్నారు. అలాగే కోడి, మేక,చేప మాంస వ్యర్థాలను రోడ్ల వెంబడి వెయ్యకుండా కఠిన చర్యలు తీసుకోని నగరంలోని చికెన్, మటన్,దుకాణాలను గుర్తించి వాటి నుండి వ్యర్థాలను సేకరించి తరలించే కట్టుదిట్టమైన చర్యలను జిహెచ్ఎంసి చేపట్టాలని ప్రజల డిమాండ్ చేస్తున్నారు. జాడా లేని అధికారుల పర్యవేక్షణమాంసం దుకాణాలపై ఆకస్మికంగా దాడులు జరిపి మాంసం నాణ్యత, పరిశుభ్రతను పర్యవేక్షించడం కాక ఆరోగ్య ప్రమాణాలను పాటించని వ్యాపారులపై చర్యలు తీసుకోవాల్సిన అధికారులు జాడాలేదనే విమర్శలు వెల్లి వెతుకుతున్నాయి. జిహెచ్ఎంసి పరిధిలో అధికారులు తనిఖీలు ఎప్పుడు చేస్తారో వారికి తెలియాలి.అసలు అధికారులు తనిఖీలు చేస్తారా లేక నెల నెల మామూళ్ల తీసుకొని మౌనంగా ఉంటారా అంటూ ప్రజలు మండిపడుతున్నారు. కల్వకుర్తి నగరంలో సుమారుగా 20కి పైగా మాంసం దుకాణాలు ఉండగా జిహెచ్ఎంసి అధికారులు ఏ ఒక్కనాడు తనిఖీలు చేసి చర్యలు తీసుకున్న పాపానా పోలేదు. ఫుట్ పాత్ లపై సైతం మాంసం విక్రయాలు జరుగుతున్నాయి. ఏం మాంసం అమ్ముతున్నారో కూడా తెలియని పరిస్థితి వీటిని పట్టించుకోలేని అధికారులు మరి విధులు ఏం నిర్వహిస్తున్నారు సిహెచ్ఎంసి కమిషనర్ కు ఉన్నత అధికారులకే తెలియాలి. మాంసం వ్యాపారులు పాటించాల్సిన నిబంధనలుమాంసం వ్యాపారులు విధిగా తమ దుకాణాలలో చెత్తబుట్టలను, కంటేనర్లను, వేడి నీటితో శుభ్రం చేయాలని దుకాణం నిత్యం పరిశుభ్రంగా ఉంచుకోవాలని దుకాణంలో పనిచేసే సిబ్బంది అప్రాన్లు, హెడ్ గేర్, విధిగా బాలే వాడాల్సి ఉంది. దుకాణ పరిసర ప్రాంతాలలో బ్లీచింగ్ పౌడర్, అవసరాల మేరకే నీటి నిలువ ఉంచాలి.ఇబ్బందికి చర్మవ్యాధి లేకుండా జాగ్రత్త పడాలి. దుకాణాలలో ఈగలు లేకుండా చూడాలి. బాల కార్మికులతో పని చేయించరాదు. వినియోగదారుల సౌకర్యార్థం ఫిర్యాదు చేసేందుకు సంబంధిత అధికారుల పేర్లు ఫోన్ నెంబర్లతో బోర్డును ఏర్పాటు చేయాలి. దీనిపై అధికారుల దృష్టి సాధించాలని నగర ప్రజలు సూచిస్తున్నారు.

## ఉపాధ్యాయ, అధ్యాపకులు ఎమ్మెల్సీ ఎన్నికలలో నీతి నిజాయితీగా ఓటు వెయ్యాలి

మిర్యాలగూడ, ఫిబ్రవరి 10 :-( వార్త మిర్రర్) ఉపాధ్యాయ విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా తన గెలుపు కోసం మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని వరంగల్, ఖమ్మం, నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పొన్నాల గోపాల్ రెడ్డి ఉపాధ్యాయులకు అధ్యాపకులకు విజ్ఞప్తి చేశారు. నేడు సోమవారం నామినేషన్ పత్రాలు టర్నింగ్ ఆఫీసర్ కు సమర్పించిన అనంతరము విలేకరులతో మాట్లాడుతూ ఇప్పుడు జరుగుతున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీలు ఎన్నికలు ఈరోజు చూస్తే రాజకీయ పార్టీల తలతన్నే విధంగా ఉన్నది అనిపిస్తుంది ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థులకు ఇంత పెద్ద ఎత్తున డబ్బు ఖర్చు పెట్టడం చూస్తున్నాం ఎక్కడి నుంచి వచ్చినది ఇంత ఖర్చు పెట్టినవారు రేపు గెలుపొందిన తర్వాత అంతకు రెట్టింపు సంపాదించు కుంటారే తప్ప ఉపాధ్యాయుల విద్యారంగ సంక్షేమం కోసం పనిచేయరు అనేది నిజం అందుకే బుద్ధి జీవులైనటువంటి ఆచార్య అధ్యాపక ఉపాధ్యాయులు ఆలోచించి ఇంకా సమాజంలో ఉపాధ్యాయులు నీతి నిజాయితీగా ఉన్నారని రుజువు చేసుకునేందుకు నిజాయితీ కలిగిన ఉపాధ్యాయ ఉద్యమ నాయకులు గోపాల్ రెడ్డి పన్నాలను మొదటి ప్రాధాన్యత ఓటుతో గెలిపించ వలసిందిగా కోరారు.



# క్రైమ్ మిర్రర్ రిపోర్టర్ ఉప్పల వెంకటేష్ జన్మదిన వేడుకలు.

### హాజరైన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి



సంస్థాన్ నారాయణపుర్, ఫిబ్రవరి 10(వార్త మిర్రర్):యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపుర్ మండల కేంద్రంలో మండల క్రైం మిర్రర్ రిపోర్టర్ ఉప్పల వెంకటేష్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు,ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి విచ్చేసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రైమ్ మిర్రర్ దినపత్రికలో ఎప్పటికప్పుడు వార్త కథనాలనందిస్తూ ప్రజల ఆదరణ పొందుతూ ముందుకు సాగాలని సూచించారు, పత్రికా రంగంలో ప్రజల వెంటే ఉండాలని ప్రజా సమస్యలను వెలికి తీసి మా దృష్టికి తీసుకువస్తే ఆ సమస్యను పరిష్కరించడానికి మేము




ముందు ఉంటామని కోరారు,ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి ఏపూరి సతీష్, మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి నరసింహ, మాజీ మండల పార్టీ అధ్యక్షులు నయిమ్ షరీఫ్, రాత్తిపెల్లి యాదయ్య, చిలువేరు అంజయ్య, దూసరి వెంకటేష్ గౌడ్, ప్రజా జ్యోతి రిపోర్టర్ చిలువేరు వీరేశం, యువజన కాంగ్రెస్ మండల నాయకులు ఉప్పల నాగరాజు, విడం సాయి కిషోర్ నేత, బల్గురి శివ, బద్దుల మురళి, మారగోని శంకర్, లోకనాథం, నిజం రిపోర్టర్ సింగం కృష్ణ, రేవనపల్లి గోపాల్, సిరిమువ్వల శ్రీకాంత్, కిరణ్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# బస్తీ దవాఖానా,ఉప కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా ఉప వైద్యాధికారి

వార్త మిర్రర్ రాయికల్ (తిరుమల శంకర్) ఫిబ్రవరి 10 జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని బస్తీ దవాఖానా మరియు ఉప కేంద్రాన్ని సోమవారం జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ ఎన్ శ్రీనివాస్ పరిశీలించారు. నాణ్యమైన వైద్య సేవలు అందించాలని సూచించారు. క్షయ వ్యాధి నివారణకు పెద్దల బిసిజి టీకా కు అర్హులను గుర్తించి ఆన్లైన్ లో నమోదు చేయాలని అన్నారు..ఈ కార్యక్రమంలో హెచ్ఈఓ సాగర్ రావు, పర్యవేక్షకులు ఈల్లెందుల శ్రీనివాస్, ఏ.శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.



# దేవరకొండ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో కుక్కలు పందులు

**మెటర్నటీ వార్డ్ చిన్నపిల్లల గర్భిణీల వార్డులలో కుక్కల బెడద**

**పట్టించుకోని ఆసుపత్రి ఉన్నతాధికారులు జిల్లా అధికారులు**

**ఆస్పత్రి లో భయం గుప్పిట్లో ఉన్నతాధికారులు డాక్టర్లు**



దేవరకొండ ఫిబ్రవరి 10 వార్త మిర్రర్ :దేవరకొండ ఏరియా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు గత కొంతకాలంగా కుక్కల బెడద వెంటాడుతుంది. దేవరకొండ డివిజన్ పరిధి నుండి నిత్యం వందలాదిమంది రోగులు వస్తూ ఉంటారు. దేవరకొండ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో నిర్లక్ష్యానికి నిలువుటద్దం హాస్పటల్ ఉన్నతాధికారుల పనితీరు. దేవరకొండ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో గత కొన్ని సంవత్సరాలుగా రోజు 24 గంటలలో కుక్కలు పందుల బెడద మరింత తీవ్రమవుతున్న ఆసుపత్రి ఉన్నతాధికారులు నిమ్మకు నీరతనట్లుగా ప్రవర్తిస్తున్న తీరు ఏమి బాగోలేదని ప్రజలు విమర్శిస్తున్నారు. దేవరకొండ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ముఖ్యంగా గర్భిణీలు బాలింతలు చిన్నపిల్లల విభాగాలు రోజు కితకితలు ఆడుతుంటాయి. చిన్నపిల్లల విభాగాలు గర్భిణీ స్త్రీల విభాగాలు ముత్యం సెక్యూరిటీ పర్యవేక్షణలో లేకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ తీరు బాగాలేదని రోగులు వారి బంధువులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో వార్డులు వరండాలు పరిసరాల్లో నిత్యం రోగుల రద్దీ కంటే కుక్కల రద్దీ ఎక్కువగా కనిపించడం గమనార్హం. ముఖ్యంగా గర్భిణీలు బాలింతలు జనరల్ వార్డులలో కుక్కల స్థిర విహారం అంతా ఇంతా కాదు. ఇలాంటి సంఘటనలు అధికారులు చూసినట్టుగా వదిలేస్తూ ఆసుపత్రిలో కుక్కలు కూడా పేషంట్ల వలె ఒక భాగం అయిపోయాయి. ఈ విషయాన్ని ఆస్పత్రిలో ఉండే కొంతమంది విమర్శించినప్పటికీ ఆస్పత్రి వార్డులు పరిసరాల్లో ప్రత్యేక వార్డు రూమ్ లోకి పొరపాటున కుక్కలు ప్రవేశిస్తే పరిస్థితి ఏంటని బిక్కుబిక్కుమంటు ఉంటున్నామని బాలింతల తల్లిదండ్రులు బంధువులు వాపోతున్నారు. అంతేకాకుండా గత మూడు రోజుల క్రితం ఆసుపత్రిలో 11 గంటల రాత్రి సమయంలో పసికందుల వార్డు వద్ద ఎటువంటి సెక్యూరిటీ లేకపోవడంతో పాటు రాత్రి సమయంలో కుక్కలు గుంపులు గుంపులుగా విహారం చేస్తున్నాయి. ఆస్పత్రిలో కుక్కలు పందుల బెడదకు ముఖ్య కారణం ఆసుపత్రిలో ఉపయోగించే వేస్ట్ ను ఎటువంటి నియమ నిబంధనలు లేకుండా వారి ఇష్టానుసారంగా రాత్రి సమయంలో ఆసుపత్రి ప్రహరీ గోడపై విసిరేయడంతో కుక్కలు పందులు వాటిని ఆసుపత్రిలో ఇష్టానుసారంగా స్థైరవిహారం చేస్తున్నాయి. కనీసం చిన్నచిన్న జాగ్రత్తలు తీసుకోకుండా ఆసుపత్రి సిబ్బంది ఉన్నతాధికారులు ఎంత నిర్లక్ష్యంగా నిర్లజ్జగా ఇలాగ పనిచేస్తున్నారు ప్రధాన సంఘటనలు జరగబోక మునుపే ఆసుపత్రి సిబ్బంది ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కుక్కల పందుల విషయంలో ఇప్పటికైనా స్పందించి వాటిని ఆసుపత్రిలో నియంత్రించకపోతే పెద్ద నష్టం జరుగుతుందని గర్వీణుల బంధువులు వారి ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాత్రి వేళలో మరింత భయంతో దిక్కుబిక్కుమంటూ ఉండాల్సి వస్తుందని వేమరా పాటుగా ఒక్క క్షణం ఉన్న బాలింతలకు అప్పుడప్పుడు భారి నష్టం జరుగుతుందని ఈ విషయాన్ని గమనించి జిల్లా మెడికల్ అధికారులు దేవరకొండ డివిజన్ ఉన్నతాధికారులు అధికారులు స్పందించి వెంటనే కుక్కలు విడుదల నుండి శాశ్వత పరిష్కారం దిశగా వైద్యశాఖ ఉన్నతాధికారుల సమీక్ష ఉండాలని ఆస్పత్రిలోని ప్రజలు కోరుతున్నారు.

# తెలుగు రాష్ట్రాల్లో ఎన్ని త్రివేణి సంగమాలు ఉన్నాయో తెలుసా?

**తెలుగు రాష్ట్రాల "ప్రయాగ్? రాజ్?లు" ఇవే! -**

**మనకూ త్రివేణి సంగమాలు - సప్తనదీ సంగమ స్థానం కూడా ఉన్నాయి!**



తిరుమల శంకర్ రాయికల్ ప్రతినిధి వార్త మిర్రర్ రాయికల్ (తిరుమల శంకర్) ఫిబ్రవరి 10ఉత్తర్ ప్రదేశ్‌లో పెద్ద ఎత్తున మహా కుంభమేళా జరుగుతోంది. గంగ, యమున, సరస్వతి నదుల సంగమ ప్రాంతమైన ప్రయాగ్‌రాజ్‌లో ఈ ఉత్సవం వైభవంగా సాగుతోంది. హిందూ సంప్రదాయం ప్రకారం, త్రివేణి సంగమంలో స్నానమాచరిస్తే చేసిన పాపాలన్నీ తొలగిపోయి ముక్తి లభిస్తుందని భక్తకోటి నమ్మకం. మరి, ఇలాంటి సంగమ ప్రాంతాలు తెలుగు రాష్ట్రాల్లో ఎక్కడెక్కడ ఉన్నాయో మీకు తెలుసా? ఆ వివరాలు ఇప్పుడు చూద్దాం.కందకుర్తి సంగమం : తెలంగాణ రాష్ట్రంలోని నిజామాబాద్ జిల్లా, రెంజల్ మండలం, కందకుర్తి గ్రామంలో త్రివేణి సంగమం ఉన్నది. ఈ ప్రాంతంలో గోదావరి, హరిద్ర, మంజీర నదులు ఒకేచోట కలుస్తాయి. పొరుగు రాష్ట్రం మహారాష్ట్రలోని త్రయంబకేశ్వర్ వద్ద జన్మించిన గోదావరి, నిజామాబాద్ లోని కందకుర్తి ప్రాంతం నుంచే తెలంగాణలోకి ప్రవేశిస్తుంది. ఇక్కడే మంజీర నది, హరిద్ర నదులు గోదావరిలో కలుస్తాయి. తెలంగాణ రాష్ట్రంలోని ప్రముఖ త్రివేణి సంగమాల్లో ఇది ఒకటి. ఇక్కడ గోదావరి నది ఒడ్డున పురాతన శివాలయం ఉన్నది. అందుకే కందకుర్తి గ్రామాన్ని కాశీ, రామేశ్వరంతో సమానమైన పుణ్యక్షేత్రమని భక్తులు భావిస్తారు. కాళేశ్వర సంగమం :ఇది కూడా తెలంగాణలోని జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఉంది. మహాదేవ్‌పూర్ మండలంలోని కాళేశ్వర శైవక్షేత్రం వద్ద త్రివేణి సంగమం ఉన్నది. ఈ ప్రాంతంలో గోదావరి, ప్రాణహిత నదులు కలుస్తాయి. అయితే పురాణాల్లో చెప్పిన సరస్వతి నది ఇక్కడ కలుస్తుందని భక్తులు నమ్ముతారు. (ఉత్తర ప్రదేశ్?లోని ప్రయాగ్? రాజ్?లో కూడా భౌతికంగా గంగా, యమున నదులు మాత్రమే కలిసి కనిపిస్తాయి. సరస్వతి నది అనేది పురాణాల్లోనే ఉంది. ఈ నది అంతర్వాహినిగా ప్రవహిస్తుందని పండితులు చెబుతారు.) కాళేశ్వర సంగమం వద్ద "కాళేశ్వర ముక్తీశ్వర స్వామి" గుడి ఉంది.సంగం :ఈ త్రివేణి సంగమం ఆంధ్రప్రదేశ్ లో ఉంది. శ్రీకాకుళం జిల్లాలోని వంగర మండలంలో ఉన్న ఈ సంగమ ప్రదేశంలో వేగావతి, నాగావళి, సువర్ణ ముఖి నదులు కలుస్తాయి. దీన్నే 'సంగం' అని పిలుస్తారు. ఈ సిక్కోలు సంగమం, అలహాబాద్‌లో ఉన్న త్రివేణి సంగమానికి సమానమైనదిగా భక్తులు భావిస్తారు. ఈ ప్రాంతం శ్రీకాకుళానికి 56 కిలోమీటర్ల దూరంలో ఉంటుంది. సంగమేశ్వరం :ఇది తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో ఉంది. తూర్పుకనుమల్లోని వరాహ పర్వతాల్లో జన్మించిన తుంగ, భద్ర అనే 2 నదులు కర్నాటకలో ఉన్న చిక్ మంగళూరు జిల్లాలో కలిసిపోయి తుంగభద్రగా ఏర్పడతాయి. అదే రాష్ట్రంలో కొంత దూరం ప్రయాణించి, కర్నూలు జిల్లాలోని కొసిగి వద్ద ఆంధ్రప్రదేశ్?లోకి ప్రవేశిస్తుంది. అక్కడి నుంచి ప్రవహించిన తర్వాత తెలంగాణ రాష్ట్రం, జోగులాంబ గద్వాల జిల్లాలోని గుండిమల్ల గ్రామ సమీపంలో కృష్ణా నదిలో కలుస్తుంది. ఇక్కడ " సంగమేశ్వరం" అనే ప్రముఖ దేవాలయం ఉంది. అయితే, ఇది ఆంధ్రప్రదేశ్? పరిధిలో ఉంటుంది.ఈ సంగమానికి ఎంతో ప్రత్యేకత ఉంది. ఈ ప్రాంతాన్ని త్రివేణి సంగమ స్థానం కాకుండా, సప్తనదీ సంగమస్థానం అంటారు. తుంగ, భద్ర, కృష్ణ, వేణి, భీమాహారతి, మలపహరిణీ, భవనాసి ఇలా మొత్తం 7 నదులు ఇక్కడ కలుస్తాయని పండితులు చెబుతుంటారు. ఇలా తెలుగు రాష్ట్రాల్లో మొత్తం 4 నదీ సంగమాలు ఉన్నాయన్నమాట. శివరాత్రి సమయంలో ఈ సంగమాలు భక్తులతో కిటకిటలాడుతాయి.

# కొండమడుగు చైర్మన్ గాండ్ల బాల్ రాజ్ ను సన్మానించిన గోపి రజక

**డైరెక్టర్ జి.నగేష్ , కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు జి. రమేష్ ను శాలువాతో సన్మానం**



బీబీ నగర్, ఫిబ్రవరి 10(వార్త మిర్రర్):యాదాద్రి భువనగిరి జిల్లా బీబీ నగర్ మండలం మహదేవ్ పూర్ గ్రామంలో శ్రీ వేణుగోపాలస్వామి ఆలయ సన్నిధిలో తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి జిల్లా అధ్యక్షులు జూపల్లి నాగేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి గాండ్ల అశోక్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక ముఖ్యఅతిథిగా హాజరై కొండమడుగు టెంపుల్ చైర్మన్ గా జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఐనా గాండ్ల బాల్ రాజ్,మహాదేవ్ పూర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులుగా గాండ్ల రమేష్,శ్రీ వేణుగోపాలస్వామి దేవాలయం ఎండోమెంట్ డైరెక్టర్ గా గాండ్ల నాగేష్ లు నూతనంగా ఎన్నికైన సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక వారిని శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు .ఈసందర్భంగా మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన వారు అంచెలంచెలుగా ఎదిగి ఉన్నత స్థాయికి చేరుకునే విధంగా శ్రీ వేణుగోపాలస్వామి ఆశీస్సులు ఉండాలని అన్నారు.అదేవిధంగా రాష్ట్రంలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో రజకులు సర్పంచ్ లుగా, ఎంపిటిసిలుగా, జెడ్పీటీసీలుగా పోటీ చేయాలని అదేవిధంగా ఆలయ చైర్మన్ లుగా , డైరెక్టర్ లుగా పోటీలో ఉండాలని అందుకు తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర కమిటీ అండగా ఉంటుందని వారన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మరిపల్లి శ్రీనివాస్, జిల్లా కార్యవర్గ సభ్యులు అంబటి ఆంజనేయులు, జిల్లా సంయుక్త కార్యదర్శి జూపల్లి నర్సిములు, జిల్లా కార్యదర్శి బొల్లారం జహంగీర్, బీబీ నగర్ మండల అధ్యక్షులు గొలనుకొండ శేఖర్,నాయకులు గొలనుకొండ పాండు,గాండ్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ముత్తూట్ మినీ ఫైనాన్షియర్స్ నూతన బ్రాంచ్ ప్రారంభం



భువనగిరి,ఫిబ్రవరి 10(వార్త మిర్రర్):యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలో భారత్ పెట్రోల్ పంపు ఎదురుగా నూతనంగా ముత్తూట్ మినీ ఫైనాన్షియర్స్ బ్రాంచ్ నీ రీజినల్ మేనేజర్ మోహన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా రీజినల్ మేనేజర్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ గత 12 సంవత్సరలా నుండి హైదరాబాద్ ఇతర బ్రాంచ్లలో విజయ వంతముగా సేవలను అందిస్తూ నడుపుతున్నామన్నారు. అలాగే భువనగిరి పట్టణంలో కూడా ఈ బ్రాంచ్ ప్రారంభించాము అని తెలిపారు . తమ బ్రాంచ్ నందు గోల్డ్ లోన్, మైక్రో ఫైనాన్స్, గోల్డ్ కాయిన్ ఆర్నమెంట్స్, లైఫ్ ఇన్సూరెన్స్, జనరల్ ఇన్సూరెన్స్, హెల్త్ ఇన్సూరెన్స్ మనీ ట్రాన్స్ఫర్స్ , డిపాజిట్ తదితర సేవలు అందిస్తున్నామని మా భువనగిరి బ్రాంచ్ లు సేవలను వినియోగించుకోవాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎం మోహన్ రెడ్డి, బ్రాంచ్ ఇంచార్జ్ షరీఫ్, ప్రవీణ్, పరమేష్, మహేష్, యాదగిరిగుట్ట సీనియర్ జర్నలిస్ట్ రాజు, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నాటు సారా తయారు చేస్తే, అమ్ముతే కఠిన చర్యలు

## జగిత్యాల అబ్కారీ సీఐ సర్వేష్

వార్త మిర్రర్ రాయికల్ (తిరుమల శంకర్) ఫిబ్రవరి 10జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని కొత్తపేట గ్రామంలో నాటుసారా అమ్ముతూ పట్టుబడిన ఇద్దరు వ్యక్తులయినా 1.చొప్పరి నరేష్ మరియు 2. చొప్పరి బుచ్చన్న ల పై కేసులు నమోదు చేసి రాయికల్ డిప్యూటీ తహసీల్దార్ ముందర ఒక సంవత్సర కాలానికి బైండోవర్ చేయడమైనది. వారు బైండోవర్ని అతిక్రమిస్తు మరల గుడుంబా అమ్మడంతో వారిని రాయికల్ డిప్యూటీ తహసీల్దార్ ముందర హాజరు పరచడంతో వారికీ చెరో 50000/- (యభైవేల రూపాయలు) జరిమానా విధించగా, నిందితులు సోమవారం రోజున జరిమానా చెల్లించి, జరిమానా కట్టిన రశీదును సిఐ కి అందించారు. జగిత్యాల స్టేషన్ పరిధిలో ఎవరైనా నాటుసారా తయారు చెయ్యడం, కలిగి ఉండటం, అమ్మడం, రవాణా చెయ్యడం మరియు నాటుసారా ముడిసరుకు కలిగి ఉన్నట్లైతే కఠిన చర్యలు తీసుకుంటామని జగిత్యాల అబ్కారీ సీఐ సర్వేష్ తెలియచేశారు.







## మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ లో అద్దె

## చెల్లించాలని నోటీస్ ఇచ్చిన చెల్లించని దుకాణాల సీలు

మిర్యాలగూడ, ఫిబ్రవరి:- (వార్త మిర్రర్)మిర్యాలగూడ పట్టణంలోని మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ లో అద్దెలు చెల్లించని మొండి దుకాణదారులపై మున్సిపల్ అధికారులు కఠినంగా వ్యవహరిస్తున్నారు. నోటీసు ఇచ్చిన అద్దె చెల్లించని మొండి బకాయి దారుల దుకాణాలకు సీలు వేసే కార్యక్రమం సోమవారం ముమ్మరం చేశారు. కాంప్లెక్స్ లో 8 దుకాణదారులు గత 10 నుండి 20 నెలలుగా 10,29,170 రూపాయల బకాయిలున్నారు. దీంతో దుకాణం నెంబర్ 5, 6,13, 15, 45, 59, 74, 75లకు మున్సిపల్ కమిషనర్ ఎండీ. యూసుఫ్ ఆదేశాలతో అధికారులు సిబ్బందితో వెళ్లి తాళాలు వేసి సీలు వేశారు. అత్యధికంగా షాపు నంబర్ 45 ఉన్న అతను 1,99, 395రూపాయలు బకాయి ఉన్నట్టు అధికారులు తెలిపారు. అద్దె బకాయిదారులు ఇంకా ఉన్నారని నోటీసులిచ్చిన చెల్లించని వారీ షాపులు సీజ్ చేయనున్నట్టు, నిరంతరం కొనసాగిస్తామని కమిషనర్ తెలిపారు. దుకాణాల జప్తు కార్యక్రమంలో మున్సిపల్ రెవిన్యూ ఆఫీసర్ జి. జ్ఞానేశ్వరి, రెవిన్యూ ఇన్స్పెక్టర్ సాజి, జూనియర్ అసిస్టెంట్ ఎండి.మాజిద్, బిల్ కలెక్టర్ శ్రీనులు పాల్గొన్నారు.



## భూపతిపూర్ లో మామిడి

## సస్యరక్షణలపై రైతులకు అవగాహన సదస్సు

వార్త మిర్రర్ రాయికల్ (తిరుమల శంకర్) ఫిబ్రవరి 10 జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోనిభూపతిపూర్ గ్రామంలోని రైతువేదికలో ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో మామిడి తోటలలో ప్రస్తుతం చేపట్టే సస్య రక్షణ చర్యలపై రైతులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పొలాస కీటక విభాగ శాస్త్రావేత్త స్వాతి మాట్లాడుతూ తేనెమంచు పురుగు రాకుండా తయోమెతోక్సిమ్ 4గ్రాములు లేదా ఫిప్రోనిల్ 20 ఎంఎల్ లేదా ఇమిడాక్లోప్రిడ్ 4 ఎంఎల్ 10 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేయాలన్నారు. పొలాస తెగుళ్ల విభాగ శాస్త్రావేత్త బలరాం మాట్లాడుతూ.. బూడిద తెగులు ఆశిస్తే హేక్సకొనాజోలు 20 ఎంఎల్,10 లీటర్ల నీటి లో కలిపి పిచికారి చేయాలని, బంక తెగులు రాకుండా ట్రైకోడర్మా విరిడే భూమిలో వేయాలని తెలిపారు. పిందెలు బఠాణి సైజు దశలో ప్లానోఫిక్స్ 2ఎం ఎల్ , 10 లీటర్ల నీటిలో కల్పి పిచికారి చేయడం ద్వారా పిందెలు రాలడాన్ని అరికట్టవచ్చన్నారు.

### కాటమయ్య కిట్లను రాష్ట్రంలోని ప్రతి గీత కార్మికుడికి అందించాలి.

**- గౌడ్ అన్నలకు కిట్ల పంపిణీతోపాటు వాటిని ఉపయోగించడంపై ట్రైనింగ్ ఇచ్చి సర్టిఫికెట్ అందజేయాలి**

**- తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బద్దం ధనుంజయ్ గౌడ్**



నాగోల్ వార్తా మిర్రర్ ప్రతినిధి గణేష్ సాగర్ కులవృత్తులను ప్రోత్సహించేందుకు తెలంగాణ ప్రభుత్వం కల్లుగీత కార్మికులను ప్రమాదాల బారిన పడకుండా కాపాడేందుకు కాటమయ్య రక్ష సేఫ్టీ కిట్లను తీసుకొచ్చారు. ఈ ఏడాది జూలైలో రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్మెట్ లో సీఎం రేవంత్ రెడ్డి కిట్లను ఆవిష్కరించడంతోపాటు గీత కార్మికులకు అందజేశారు. వాటిని ఉపయోగించడం పై ట్రైనింగ్ సర్టిఫికెట్ అందజేస్తున్నారు 12 వేల విలువ కలిగిన ఈ కిట్టును ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేస్తుంది. రాష్ట్రవ్యాప్తంగా 1,80,000 మంది గీత కార్మికులు ఉన్నారు వీరందరికీ యుద్ధ ప్రాతిపదికన కాటమయ్య కిట్లను అందజేయాలని తెలిపారు. గీతా కార్మికుల ప్రమాదాలు మరణాలు పది సంవత్సరాల నుంచి గణనీయంగా పెరిగాయి అన్నారు. కళ్ళు తీసే సమయంలో మోకులు ముడి పడటం. చెట్లు ఎక్కేటప్పుడు జారడంతో కార్మికులు తాటి చెట్లు మీద నుంచి పడి ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బద్దం ధనుంజయ్ గౌడ్ గత పది ఏళ్లలో రాష్ట్రంలో 775 మంది గీతా కార్మికులు ప్రాణాలు కోల్పోయారు అన్నారు. దాదాపు 2 వేల మంది శాశ్వతంగా వైకల్యం పొందారన్నారు. కాటమయ్యకిట్లతో చెట్లు ఎక్కేటప్పుడు దిగేటప్పుడు ఈ కిట్లు చాలా సౌకర్యంవంతంగా ఉన్నాయన్నారు. గీత కార్మికులు ప్రమాదాల బారిన పడకుండా కాపాడేందుకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న గీతా కార్మికులందరికీ కాటమయ్య కిట్లను పంపిణీ చేయాలని. అదేవిధంగా కుటుంబ పెద్ద అర్ధాంతరంగా మృతి చెందితే ఆ కుటుంబం మొత్తం చిన్న భిన్నం అవుతుంది ఇలాంటి కుటుంబాలకు నష్టపరిహారాన్ని భారీగా పెంచి వెంటనే బాధిత కుటుంబాలకు ఇవ్వాల్సిన అవసరం ఉందనే అన్నారు మృత్యువాత పడిన కుటుంబాలకు ఉపాధి అవకాశాలను కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వం పైన ఉందని ఈ దశగా సర్కార్ అడుగులు వేయాలని తెలిపారు. తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బద్దం ధనుంజయ్ గౌడ్





### అడవిదేవులపల్లి మండల పరిషత్ లో ముసాయిదా ఓటరు జాబితా

మిర్యాలగూడ , ఫిబ్రవరి 10:- (వార్త మిర్రర్) అడవిదేవులపల్లి మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం మండల పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గాల, జిల్లా పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గాల ముసాయిదా ఓటరు జాబితా ప్రజలకు సమాచార నిమిత్తం ప్రదర్శిస్తున్నట్టు ఎంపీడీఓ మాతంగి రమేష్ తెలిపారు. వీటిపై అభ్యంతరాలుంటే తెలపాలనీ కోరారు. పర్యవేక్షకులు అమీర్ అలీ, సీనియర్ అసిస్టెంట్ వెంకట్ రెడ్డి, సిఓ ఉమ మహేశ్వరరావు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.





## దామరచర్ల ప్రాధమిక

## ఆరోగ్య కేంద్రాన్నిఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్ త్రిపాఠి

**24 గంటల కేంద్రంలో డ్యూటీ డాక్టర్ సిబ్బంది గైర్హాజరుపై ఆగ్రహం**

**షోకాజ్ నోటిస్ ఇవ్వాలంటూ అధికారులకు కలెక్టర్ ఆదేశం**

మిర్యాలగూడ, ఫిబ్రవరి 10:-( వార్త మిర్రర్) నల్గొండ జిల్లా, దామరచర్ల మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సోమవారం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆకస్మికంగా తనిఖీ చేశారు.మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ తో కలిసి పరిశీలనకు వచ్చిన కలెక్టర్కు 24 గంటల ఆసుపత్రిలో ఒక్కరే సిబ్బంది దర్శనమీయడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. డ్యూటీ డాక్టర్, ఏఎన్ఎం, ఆయుష్ డాక్టర్ ఎక్కడ అంటూ ఆరా తీసారు. రిజిస్టర్లను తనిఖీ చేశారు. అనంతరం ఆసుపత్రిలో ఉండాల్సిన మందుల స్టాకును పరిశీలించి స్టాక్ కు, లెక్కలకు పొంతన లేకపోవడం, కొన్ని మందులు ఫ్రీజర్ లో నిత్యం శితలీకరణలో ఉంచాల్సి ఉండగా నల్లగా ఫంగస్ చేరి ఉండటంతో తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించిన డ్యూటీ డాక్టర్, సిబ్బందికి షోకాజ్ నోటీసులు ఇవ్వాలంటూ కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట దామరచర్ల తహసిల్దార్ జవహర్లాల్ నాయక్, పంచాయతీ కార్యదర్శి వాసుదేవరెడ్డి పాల్గొన్నారు.



## బజాజ్ ఆటో నుంచి త్వరలోనే ఈ-రిక్షా

బజాజ్ ఆటో ప్రస్తుత ఆర్థిక సంవత్సరం చివరికి (మార్చి) ఈ-రిక్షా విభాగంలోకి ఎంట్రీ ఇవ్వనుంది. ఇప్పటి వరకు అసంఘటితంగా ఉన్న ఈ విభాగంలో గణనీయమైన వాటాపై దృష్టి సారించింది. ప్రస్తుత త్రైమాసికం చివరికి అనుమతులు రావచ్చని, నెల వారీ రూ.45,000 యూనిట్ల విక్రయ అంచనాతో ఉన్నట్టు బజాజ్ ఆటో ఎగ్జిక్యూటివ్ డైరె క్టర్ రాకేశ్ శర్మ తెలిపారు. "ఆధునిక 'ఈ%-%రిక్'ను ఈ ఆర్థిక సంవత్సరం చివరి నా టికి ఆవిష్కరించే ఉద్దేశ్యంతో ఉన్నాం. ఈ విభాగంలో ఇది కొత్త ప్రమాణాలను నిర్దేశి స్తుంది. అటు యజమానులు, ఇటు ప్రయాణికులకు సంతోషాన్నిచ్చే విధంగా ఉత్పత్తి ఉం టుంది" అని రాకేశ్ శర్మ వివరించారు. ఆటో విభాగం స్థాయిలోనే ఈ%-%రిక్ విభాగం కూడాఉంటుందని చెప్పారు. కంపెనీ ఎలక్ట్రిక్ స్కూటర్ చేతక్ గురించి మాట్లాడుతూ.. బజాజ్ ఆటో కొత్తగా ప్రవేశపెట్టిన అధిక రేంజ్, అధునాతన డిస్‌ప్లేలు, వేగవంతమైన ఛార్జింగ్, అత్యుత్తమ బూట్ స్పేస్ అందించే బజాజ్ చేతక్ 35 సిరీస్ ద్వారా ఎలక్ట్రిక్ టూ వీలర్ సెగ్మెంట్‌లో మార్కెట్ వాటాను పెంచుకోవాలనుకుంటున్నట్లు రాకేశ్ శర్మ పేర్కొన్నారు. "ఇప్పటికే ప్రవేశపెట్టిన రెండు వేరియంట్‌లు ఈ ఈవీ విభాగంలో అధిక మార్కెట్ వాటా కోసం బలమైన పాత్ర పోషిస్తున్నాయి. కొత్త సిరీస్ కూడా దిగువ శ్రేణిపై సానుకూల ప్రభావాన్ని చూపుతుంది" అని రాకేశ్ శర్మ ఆశాభావం వ్యక్తం చేశారు.

# రేట్ల కోతతో తక్షణ, దీర్ఘకాలిక ప్రభావాలు

ఆర్థిక పరిస్థితులను సులభతరం చేయడానికి, ఆర్థిక వ్యవస్థను ఉత్తేజపరిచే లక్ష్యంతో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఇటీవల కీలక వడ్డీరేట్ల తగ్గింపు నిర్ణయం తీసుకుంది. రెపో రేటును 25 బేసిస్ పాయింట్లు తగ్గిస్తున్నట్లు తెలిపింది. ఈ నిర్ణయం రెపో రేటుతో అనుసంధానమయ్యే రుణగ్రహీతలకు తక్షణ ఉపశమనం కలిగించినప్పటికీ బ్యాంకింగ్ వ్యవస్థపై, ముఖ్యంగా మార్జినల్ కాస్ట్ ఆఫ్ ఫండ్స్ బేస్డ్ లెండింగ్ రేట్ (%వీజూ=%), డిపాజిట్లతో ముడిపడి ఉన్న రుణాలపై విస్తృత ప్రభావాలు చూపడానికి కొంత సమయం పడుతుందని నిపుణులు భావిస్తున్నారు.



### రెపో లింక్డ్ రుణగ్రహీతలకు తక్షణ ప్రయోజనాలు

ఆర్‌బీఐ రేట్ల తగ్గింపు వల్ల రెపో రేటుతో ముడిపడి ఉన్న రుణాలతో రుణగ్రహీతలకు తక్షణ ప్రయోజనం చేకూరుతుంది. వాణిజ్య బ్యాంకులు ఆర్‌బీఐ నుంచి తీసుకునే రుణాలపై విధించే వడ్డీని రెపో రేటు అంటారు. రెపో రేటును తగ్గించడం వల్ల ఈ రుణగ్రహీతలకు వడ్డీ రేట్లు తగ్గుతాయి. ఎందుకంటే బ్యాంకులు ఆ ప్రయోజనాన్ని వెంటనే లబ్ధిదారులకు బదిలీ చేస్తాయి. ఇది చాలా మంది రుణగ్రహీతలకు సమాన నెలవారీ వాయిదాలను (%జువీ×%) తగ్గించడానికి దారితీస్తుంది.

### ఎంసీఎల్ఆర్ రుణాలపై ప్రభావం ఆలస్యం

ఆర్‌బీఐ తీసుకున్న నిర్ణయంతో ఎంసీఎల్ఆర్‌తో ముడిపడి ఉన్న రుణాలపై ప్రభావం వెంటనే కనిపించదు. ఎంసీఎల్ఆర్ అనేది గృహ రుణాలు, వ్యక్తిగత రుణాలు, ఇతర రుణాలపై వడ్డీ రేట్లను నిర్ణయించడానికి బ్యాంకులు ఉపయోగించే బెంచ్‌మార్క్ వడ్డీ రేటు. రెపో రేటు మాదిరిగా కాకుండా బ్యాంకులకు నిధుల వ్యయం, నిర్వహణ ఖర్చులు.. వంటి వాటిపై ఆధారపడి ఎంసీఎల్ఆర్‌లో మార్పులు ఉంటాయి. రేట్ల కోత ప్రభావం ఎంసీఎల్ఆర్‌లో పూర్తిగా ప్రతిబింబించడానికి కనీసం రెండు త్రైమాసికాలు పట్టవచ్చని నిపుణులు సూచిస్తున్నారు. బ్యాంకులు తమ వ్యయాలను సర్దుబాటు చేయడానికి, రేట్ల తగ్గింపు ప్రయోజనాలను రుణగ్రహీతలకు బదిలీ చేయడానికి కొంత సమయం వేచిచూడాల్సి ఉంటుంది. ఫలితంగా ఎంసీఎల్ఆర్ లింక్డ్ లోన్లు తీసుకున్నవారు తమ ఈఎంఐలు తగ్గాలంటే మరికొంత కాలం ఆగాలి.

### డిపాజిట్లకు సవాల్..

వడ్డీరేట్ల తగ్గింపు డిపాజిట్ల పరంగా బ్యాంకులకు సవాలుగా మారుతుంది. రుణ రేట్లు తగ్గుతాయని భావిస్తున్నప్పటికీ డిపాజిట్లపై అందించే వడ్డీ రేట్లను కూడా బ్యాంకులు నిర్వహించాల్సి ఉంటుంది. డిపాజిట్ రేట్లను వెంటనే తగ్గించడం వల్ల బ్యాంకులు డిపాజిటర్లను ఆకర్షించడం, వారిని నిలుపుకోవడం కష్టతరం అవుతుందని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు. వినియోగదారులు తమ పొదుపుపై మంచి రాబడిని కోరుకునే ఇతర మార్గాలను ఎంచుకుంటారని విశ్లేషిస్తున్నారు.

# దిరియాపై దేశీ దిగ్గజాల కన్ను

## సౌదీ అరేబియా గిగా ప్రాజెక్ట్
## 63 బిలియన్ డాలర్ల పెట్టుబడులు
## టాటా, ఒబెరాయ్ గ్రూప్ ఆసక్తి

న్యూఢిల్లీ/దావోస్: సౌదీ అరేబియాలో దిరియా పేరుతో తలపెట్టిన అతిభారీ(గిగా) టూరిజం ప్రాజెక్టుపై దేశీ కార్పొరేట్ దిగ్గజ గ్రూప్‌లు ఆసక్తి చూపుతున్నట్లు తెలుస్తోంది. 63 బిలియన్ డాలర్ల పెట్టుబడితో రూపొందనున్న ఈ ప్రాజెక్టులో దేశీ దిగ్గజాలు టాటా గ్రూప్, ఒబెరాయ్ గ్రూప్ తదితరాలు ఇన్వెస్ట్ చేయనున్నట్లు దిరియా సీఈవో జెర్రీ ఇన్‌జెరిల్లో పేర్కొన్నారు. సిటీ ఆఫ్ ఎర్త్‌గా పేర్కొంటున్న ఈ ప్రాజెక్టును సౌదీ అరేబియా రాజధాని రియాద్ చివర్లో నెలకొల్పుతున్నారు. లక్ష మంది ప్రజలకు గృహాలు, మరో లక్ష మందికి కార్యాలయ ప్రాంతాలతో ప్రాజెక్టు రూపొందనుంది. ఈ కొత్త నగరం 40 విలాసవంత హోటళ్లు, 1,000కుపైగా షాపులు, 150 రెస్టారెంట్లు, 20,000 సీట్ల సామర్థ్యంగల మల్టీపర్పస్ ఈవెంట్లకు వీలయ్యే ఒపేరా హౌస్‌సహా గోల్ఫ్ కోర్స్, కేఫ్‌లు, యూనివర్శిటీలు, కల్చరల్ అసెట్స్, మ్యూజియంలు తదితరాలతో ఏర్పాటుకానుంది.




# తగ్గిన బంగారం అక్రమ రవాణా



న్యూఢిల్లీ: బంగారం అక్రమ రవాణాకు దిగుమతి సుంకం తగ్గింపు కొంత చెక్ పెట్టింది. గతేడాది జూలైలో బంగారంపై దిగుమతి సుంకాన్ని 15 శాతం నుంచి 6 శాతానికి కేంద్రం తగ్గించడం గమనార్హం. అనంతరం అక్రమ రవాణా (స్మగ్లింగ్/దొంగ రవాణా) గణనీయంగా తగ్గినట్టు పరోక్ష పన్నుల కేంద్ర మండలి (సీబీఐసీ) చైర్మన్ సంజయ్ కుమార్ అగర్వాల్ తెలిపారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నుంచి జూన్ మధ్య దేశవ్యాప్తంగా పలు విమానాశ్రయాల్లో 847 కిలోల బంగారాన్ని (రూ.544 కోట్లు) డీఆర్ఐ అధికారులు జప్తు చేసినట్టు ప్రభుత్వ గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. అంతర్జాతీయ ప్రయాణికులు, సరిహద్దులు, దేశంలోకి వచ్చే కార్గోల వద్ద అధికారుల నిఘా పెరిగినట్టు సంజయ్ కుమార్ చెప్పారు. కస్టమ్స్ డ్యూటీ ఎగ్గొట్టేందుకు సరిహద్దుల ద్వారా వస్తు అక్రమ రవాణా జరుగుతుండడం తెలిసిందే. 2023%-%24 ఆర్థిక సంవత్సరంలో డీఆర్ఐ అధికారులు ఈశాన్య సరిహద్దుల వద్ద 1,319 కిలోల బంగారం అక్రమ రవాణాన్ని అడ్డుకుని, ఆ మొత్తాన్ని స్వాధీనం చేసుకున్నారు. ముఖ్యంగా బంగ్లాదేశ్, మయన్మార్ సరిహద్దుల వద్ద ఎక్కువ మొత్తం పట్టుబడింది. కస్టమ్స్ విభాగం సహా సీబీఐసీ కలసి గత ఆర్థిక సంవత్సరం మొత్తం మీద జప్తు చేసిన బంగారం 4,870 కిలోలుగా ఉంది. దిగుమతి సుంకం తగ్గింపుతో ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రిటైల్ బంగారం ఆభరణ వర్తకుల (జ్యుయలర్లు) ఆదాయం 22%-%25 శాతం పెరుగుతుందని క్రిసిల్ రేటింగ్స్ అంచనా వేయడం గమనార్హం.

# ఆవిష్కరణలతోనే ఫార్మాకు భవిష్యత్: కేంద్ర వాణిజ్య మంత్రి పీయూష్ గోయల్



న్యూఢిల్లీ: ఆవిష్కరణలతోనే భారత ఫార్మా పరిశ్రమ రాణించగలదని కేంద్ర వాణిజ్య మంత్రి పీయూష్ గోయల్ అన్నారు. ఆవిష్కరణలు లేకపోతే ఈ పరిశ్రమే మనుగడ సాగించలేదని హెచ్చరించారు. ఫార్మా రంగం పరిశోధన, అభివృద్ధి (ఆర్అండ్‌డీ) కోసం ఎప్పుడూ ప్రభుత్వంపైనే ఆధారపడడం పట్ల ఆందోళన వ్యక్తం చేవారు. "దురదృష్టవశాత్తూ మన దేశంలో ప్రతి దాని కోసం ప్రభుత్వం వైపు చూసే బలహీన మనస్తత్వ ధోరణి నెలకొంది. ప్రభుత్వం పన్ను రాయితీలు కల్పించినప్పుడే పరిశోధన నిర్వహిద్దామని అనుకుంటారు. విజయానికి ఆవిష్కరణలే ఆధారమైన పరిశ్రమ ఇది. ఎవరైతే ఆవిష్కరణకు దూరంగా ఉంటారో వారి కథ ముగిసినట్టే"అని ముంబైలో ఫార్మా కంపెనీలు నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా మంత్రి వ్యాఖ్యానించారు. మారుతున్న జీవనశైలి తీరులు, సమాజం, రోగుల డిమాండ్లు, అవసరాలకు అనుగుణంగా పరిశ్రమ కూడా మారాలని సూచించారు. ప్రాజెక్టులతో ఫార్మా పరిశ్రమ ముందుకు వచ్చి.. ప్రభుత్వం, విద్యా సంస్థల సహకారంతో పరిశోధనపై దృష్టి పెట్టాలని సూచించారు. ఇక్కడ ఆవిష్కరణలతో పేటెంట్లు సంపాదించుకుని, ఇక్కడి నుంచి ఎగుమతులు చేయాలని పిలుపునిచ్చారు. 'అనుసంధాన్ నేషనల్ రీసెర్చ్ ఫౌండేషన్' (ఏఎన్ఆర్ఎఫ్) కింద 2023%-%28 కాలానికి కేంద్రం రూ.50,000 కోట్ల నిధిని ప్రకటించడం గమనార్హం. దీని కింద పరిశోధన, ఆవిష్కరణలకు చేయూతనివ్వనుంది. స్విట్జర్లాండ్, యూఎస్, జపాన్ దేశాల్లో తలసరి ఆదాయం చాలా పెద్ద మొత్తంలో ఉందని, ఇందుకు అక్కడి కంపెనీల ఆవిష్కరణలే కారణమని మంత్రి గోయల్ చెప్పారు. "నాణ్యత, ఆవిష్కరణ అన్న రెండు అంశాలపై మీ మనుగడ ఆధారపడి ఉంది"అని పేర్కొన్నారు. ప్రజావేగులుగా మారి తప్పుడు విధానాలకు పాల్పడుతున్న, నకిలీ మందులు తయారు చేస్తున్న కంపెనీల గుట్టు బయటపెట్టాలని పులుపునిచ్చారు. పెద్ద కంపెనీలు చిన్న కంపెనీలను దత్తత తీసుకుని, ఉత్తమ తయారీ విధానాలను అనుసరించడం ద్వారా అవి వృద్ధి చెందేందుకు సహకారం అందించాలని కోరారు.



## ఈ స్కూటర్‌ను 18 లక్షల మంది కొనేశారు

టీవీఎస్ ఎన్‌టార్క్ 125 అమ్మకాల్లో అరుదైన మైలురాయిని చేరుకుంది. 2024 డిసెంబర్ చివరి నాటికి కంపెనీ 18,88,715 యూనిట్లను విక్రయించింది. దీంతో హోండా యాక్టివా, టీవీఎస్ జుపిటర్, సుజుకి యాక్సెస్ తరువాత.. ఎన్‌టార్క్ 125 అత్యధికంగా అమ్ముడైన నాల్గవ స్కూటర్‌గా రికార్డ్ క్రియేట్ చేసింది. టీవీఎస్ మోటార్ 2018 ప్రారంభంలో ఎన్‌టార్క్‌ను ప్రవేశపెట్టింది. ఆ సమయంలో భారతదేశంలో 125సీసీ స్కూటర్లకు మంచి డిమాండ్ ఉండేది. అప్పటి నుంచి కంపెనీ దీనిని అప్డేట్ చేస్తూ.. కొత్త వేరియంట్‌లను ప్రవేశపెడుతూనే ఉంది. కంపెనీ అమ్మకాలు పెరగడానికి కూడా ఈ స్కూటర్ దోహదపడింది.

## ఫ్లిప్‌కార్ట్ ఫౌండర్
## కొత్త బిజినెస్.. సీఈవో కోసం అన్వేషణ!

ఈ-కామర్స్ వ్యాపారంలో అగ్రగామిగా దూసుకెళ్తోంది ఫ్లిప్‌కార్ట్. దాన్ని స్థాపించి విజయవంతంగా తీర్చిదిద్దిన బిన్నీ బన్సాల్ తాజాగా మరో ఈ-కామర్స్ బిజినెస్‌ను ప్రారంభించనున్నట్లు తెలిసింది. ఫ్లిప్‌కార్ట్ సహ వ్యవస్థాపకుడు బిన్నీ బన్సాల్ ఇటీవలే ఫ్లిప్‌కార్ట్‌లో తన మిగిలిన వాటాను కూడా విక్రయించిన సంగతి తెలిసిందే. ఫ్లిప్‌కార్ట్ పూర్తిగా వాల్‌మార్ట్ యాజమాన్యంలోకి వెళ్లిపోయిన నేపథ్యంలో బిన్నీ బన్సాల్ ఈ-కామర్స్ మార్కెట్లో మరో కొత్త వ్యాపారాన్ని ప్రారంభించేందుకు సిద్ధమవుతున్నారు. భారతీయ, అంతర్జాతీయ ఈ-కామర్స్ సంస్థలకు డిజైన్, మర్చండైజ్, లేబర్ వంటి సహాయపడే వ్యాపారాన్ని స్థాపించాలని బన్సాల్ చూస్తున్నారు. ఇది స్టార్టప్ నాలెడ్జ్ ప్రాసెస్ అవుట్‌సోర్సింగ్ కంపెనీగా పని చేస్తుంది. వాణిజ్య సంస్థలకు బ్యాకెండ్ కార్యకలాపాలతో సహాయం చేస్తుంది.

### సీఈవో కోసం అన్వేషణ

సమాచార వర్గాల ప్రకారం, బిన్నీ బన్సాల్ తన కొత్త వ్యాపారంలో కేవలం తన సొంత డబ్బును మాత్రమే పెట్టుబడి పెడుతున్నారు. అయితే కంపెనీ రోజువారీ కార్యకలాపాలలో ఆయన నేరుగా పాల్గొనరు. వ్యాపారాన్ని పర్యవేక్షించడానికి సీఈవో కోసం అన్వేషిస్తున్నారు. వాల్‌మార్ట్ 2018లో 16 బిలియన్ డాలర్లకు ఫ్లిప్‌కార్ట్‌ను కొనుగోలు చేసింది. దీంతో ఫ్లిప్‌కార్ట్‌కు బిన్నీ బన్సాల్ దూరమయ్యారు. విక్రయ ఒప్పందంలో భాగమైన ఐదేళ్ల నాన్-కాంపిటేట్ నిబంధన గడువు ఈ సంవత్సరం ముగిసింది. ఫ్లిప్‌కార్ట్‌ను వీడిన తర్వాత బిన్నీ బన్సాల్ ఏంజెల్ ఇన్వెస్టర్‌గా చురుగ్గా ఉంటూ బహుళ వ్యాపారాలకు మద్దతు ఇస్తున్నారు. బన్సాల్ కొత్త వ్యాపారం స్వీయ-నిధులతో ఉంటుందని, బయటి నుంచి నిధులను స్వీకరించదని భావిస్తున్నారు. అంతర్జాతీయంగా ఉన్న ఈ-కామర్స్ సంస్థలకు కీలకమైన సహాయాన్ని అందించే గ్లోబల్ కంపెనీగా తన కొత్త సంస్థను బిన్నీ బన్సాల్ తీర్చిదిద్దనున్నారు.

## టమాటా ధరలు మరింత
## తగ్గించిన కేంద్రం - మరింత చౌకగా..

గత కొన్ని రోజులకు ముందు టమాట ధరలు ఆకాశాన్నంటిన సంగతి తెలిసిందే. క్రమంగా ధరలు తగ్గుముఖం పట్టినప్పటికీ కేజీ రూ. 100 కంటే ఎక్కువ వద్ద లభిస్తున్నాయి. ఈ సమయంలో కేంద్రం టమాటాలకు సంబంధించి కీలక నిర్ణయం తీసుకుంది. దీని గురించి మరిన్ని వివరాలు ఈ కథనంలో తెలుసుకుందాం. నివేదికల ప్రకారం.. నేషనల్ కోఆపరేటివ్ కన్స్యూమర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ అండ్ నేషనల్ అగ్రికల్చరల్ కోఆపరేటివ్ మార్కెటింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ 2023 ఆగస్టు 20 నుండి కిలో రూ. 40 రిటైల్ ధరకు టమోటాలు విక్రయించనున్నట్లు తెలుస్తోంది. ధరల పెరుగుదల సమయంలో కూడా కేంద్రం తక్కువ ధరలకే ప్రజలకు టమాటాలు అందించిన సందర్భాలు గతంలో కూడా చాలానే వెలుగులోకి వచ్చాయి. ఆగస్ట్ 15న ప్రభుత్వం టమాటా ధరలను రూ.50కి తగ్గించింది, తాజాగా ఈ ధరలను మరింత తగ్గిస్తూ ప్రకటించింది. ఇప్పటి వరకు కూడా కేంద్రం ఏకంగా 15 లక్షల కేజీల టమాటాలు విక్రయించినట్లు తెలుస్తోంది. విక్రయాలు ఢిల్లీలో మాత్రమే కాకుండా రాజస్థాన్, ఉత్తరప్రదేశ్, వారణాసి, బీహార్, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ మొదలైన రాష్ట్రాల్లో కూడా జరిగినట్లు సమాచారం. కేవలం గత 15 రోజుల్లో ఢిల్లీ, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల్లో ఏకంగా 560 టన్నుల టమోటాలను విక్రయించింది.

## 'ఎక్స్'లో మార్పులు.. యూజర్లకు భారీ షాక్!



ట్విటర్ (ఎక్స్) అధినేత ఎలాన్ మస్క్ యూజర్లకు షాకిచ్చారు. ఎక్స్ ఫ్లాట్ ఫామ్ నుంచి అకౌంట్లను బ్లాక్ చేసే 'బ్లాక్' ఆప్షన్‌ను తొలగిస్తున్నట్లు ప్రకటించారు. 'టెస్లా ఓనర్స్ సిలికాన్ వ్యాలీ' ఎక్స్ అకౌంట్ యూజర్ 'బ్లాక్ అండ్ మ్యూట్' ఈ రెండింటిలో మీరు దేనికి ప్రాధాన్యత ఇస్తారంటూ ప్రశ్నించిన సందర్భంగా ఎలాన్ మస్క్ పైవిధంగా స్పందించారు. బ్లాక్ ఆప్షన్ డిలీట్ చేస్తున్నట్లు తెలిపిన మస్క్.. యూజర్లు ఇతర అకౌంట్ల నుంచి ఏదైనా సమస్యలు తలెత్తితే మ్యూట్ అనే ఆప్షన్‌ను ఉపయోగించుకోవచ్చని అన్నారు. ఇక తాము డిలీట్ చేసిన బ్లాక్ అనే ఫీచర్ వల్ల పెద్ద ఉపయోగం లేదనే అభిప్రాయాన్ని మస్క్ వ్యక్తం చేశారు. కానీ, ఎవరైతే మన అకౌంట్‌లను మ్యూట్ చేశారో వాళ్లు వారి ఎక్స్ అకౌంట్‌లో ఏ పోస్ట్‌లు పెడుతున్నారో, ఎన్ని కామెంట్స్, ట్వీట్‌లు, రీట్వీట్‌లు ఎవరు చేస్తున్నారో తెలుసుకోవచ్చు. డైరెక్ట్‌గా మెసేజ్ చేయొచ్చు. ఇలా డైరెక్ట్ మెసేజ్‌లు చేస్తే వాటిని బ్లాక్ చేసుకోవచ్చు. ఆ పోస్ట్‌లను తన స్నేహితులకు పంపుకోవచ్చు. డైరెక్ట్‌గా మెసేజ్ కూడా చేసే అవకాశం ఉందని బ్లూమ్‌బెర్గ్ నివేదించింది. మరోవైపు, సోషల్ మీడియాలో బ్లాక్ అనే ఆప్షన్ యూజర్ల భద్రత విషయంలో కీలకంగా వ్యవహరిస్తుంది. ఇప్పుడీ ఈ ఫీచర్‌ను తొలగించడంపై నెటిజన్ల నుంచి విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మస్క్ తీసుకున్న నిర్ణయం కారణంగా ఆన్‌లైన్‌లో వేధింపులు ఎక్కువయ్యే అవకాశం ఉందని ఎక్స్ వినియోగదారులు ఆరోపిస్తున్నారు.